



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





## 400 రోజులు, 4000 కిలోమీటర్లు





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా జరుగుతున్న దారుణాలు, ప్రజలకి జరిగిన అన్యాయాన్ని, వైసీపీ నాయకుల ఆక్రమాలను ఎత్తి చూపే విధంగా 'నాలుగేళ్ల నరకం' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. జగన్‌రెడ్డి పాలనలో ప్రజల ఇబ్బందులను తెలియచేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దాదాపు నెల రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపడతారు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## నాలుగేళ్ల నరకం

ఇది రాష్ట్రమా... రావణ కాష్టమా

వరుసగా జరుగుతున్న నేరాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్

6



ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్‌పై

## సీబీఐ దర్యాప్తు జరిపించాలి

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య

11



## జగన్ పాలనలో
# నరకం చూస్తున్న జనం!

- పేదలకు ఇళ్లబిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్న సైకో
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతిఎకరాకు సాగునీరు
- అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక పాలసీ ప్రక్షాళన
- రచ్చబండ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్

4

## మాలల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

జగన్ ధృతరాష్ట్ర కౌగిలిలో దళితులు విలవిల ◆ అంతులేని దమనకాండ ◆ అన్ని విధాలుగా అణచివేత ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం ◆ రూ.33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ నిధులు దారి మళ్లింపు

8

# పతనమైన రాష్ట్ర, ప్రజల భవిత

- జగన్ హయాంలో పాతాళంలోకి మూల ధన వ్యయం
- మౌలిక సదుపాయాలపై రాష్ట్రంలో ఖర్చు దేశంలో అట్టడుగు స్థాయిలో
- 2022 - 23 బడ్జెట్ కేటాయింపుల్లో వాస్తవ ఖర్చు కేవలం 23 శాతం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో బట్టబయలైన జగన్ నిర్వాకం



ప్రజా వేదిక విధ్వంసంతో ప్రారంభమైన జగన్ పాలన అప్రతిహతంగా గత నాలుగేళ్లుగా కొనసాగటం వల్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్ పూర్తి పతనావస్థకు చేరుకున్న వాస్తవం సాక్షాత్కారమైంది. ప్రజల ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసే మౌలిక వసతుల కల్పన పూర్తిగా బీటలు వారిందని జాతీయ బ్యాంక్ 'బ్యాంక్ ఆఫ్ బరోడా' ఇటీవల విడుదల చేసిన తమ నివేదికలో వెల్లడించింది. 2022 -23 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో జగన్ ప్రభుత్వం ప్రతిపాదించిన మూలధన వ్యయంలో కేవలం 23 శాతమే ఖర్చు చేసి ఈ విషయంలో దేశంలో అధమ స్థానంలో ఉన్నట్లు ఆ నివేదిక తెలిపింది.

ఈ జగన్ ప్రభుత్వ నిర్వాకం వలనే అమరావతి శిథిలనగరమై నాలుగేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా కునారిల్లుతోంది.. నవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అటకెక్కింది.. గత నాలుగేళ్లలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా వెలుగుచూడలేదు.. రహదారులన్నీ గుంతలమయమయ్యాయి... ఒక్క టీచర్ నియామకం జరగలేదు... పెట్టుబడులు, పరిశ్రమలు పరారవుతున్నాయి... ఉద్యోగాలు దొరక్క యువత నైరాశ్యంలో ఉంది.. కష్టంతో జీవించే సామాన్యుడు బ్రతుకు దెరువు కోసం పక్క రాష్ట్రాలకు వలస వెళ్తున్నాడు. వెరసి రాష్ట్ర ప్రజల భవిష్యత్ అంధకారంలో కొట్టు మిట్టాడుతోంది.

- వివరాలు 10 పేజీల్లో..

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: 1806 కి.మీ.

26-6-2023 నడిచిన దూరం: 19.2 కి.మీ.



చైతన్యరథం

# జెట్ స్పీడుతో 1800 కి.మీ.ల మజిలీకి యువగళం!

◆ గూడూరు నియోజకవర్గంలో హోరెత్తిన లోకేష్ పాదయాత్ర

◆ హారతులు, పూలవర్షంతో యువనేతకు అపూర్వస్వాగతం

◆ అడుగడుగునా వినతుల వెల్లువ, నేనున్నానని భరోసా



సూళ్లూరుపేట/గూడూరు: జగన్‌రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా 5కోట్ల మంది జనదళం ఆశీస్సులతో జెట్ స్పీడుతో సాగిపోతున్న యువగళం పాదయాత్ర మరో మైలురాయిని అధిగమించింది. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 138వరోజు గూడూరు నియోజకవర్గం చిట్టమూరు మండలం అరవపాలెం వద్ద పాదయాత్ర 1800 కి.మీ. మజిలీకి చేరుకుంది. ఈ సందర్భంగా లోకేష్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో ఆక్వారైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని హామీ ఇస్తూ, శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. వైసిపి పాలనలో కుదేలైన ఆక్వారంగానికి మేము అందించబోయే ప్రోత్సాహకాలు ఊతమిస్తాయని తెలిపారు. 138వరోజు సూళ్లూరుపేట నియోజకవర్గంలో పూర్తయి గుణపాటిపాలెం వద్ద గూడూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. గూడూరు నియోజకవర్గ ప్రజలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు యువనేతకు హారతులు పడుతూ, పూలవర్షం కురిపించి అపూర్వస్వాగతం పలికారు. అడుగడుగునా వివిధవర్గాల ప్రజలు లోకేష్‌కు ఎదురేగి, తాము ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించుకున్నారు. అన్నమేడులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ప్రజలనుంచి అపూర్వ స్పందన లభించింది. అనంతరం యువనేత పాదయాత్ర పొడవునా వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. 138వరోజు యువనేత లోకేష్ 19.2 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1806 కి.మీ. పూర్తయింది.



## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### కళాకారుల పెన్షన్ నిలిపేశారు

నా పేరు జువ్వలపాటి పకీరయ్య, 68 సంవత్సరాలు. మాది వేముగుంటపాలెం గ్రామం. నేను రంగస్థల నటుడిని. 16వయేట నుంచి స్టేజి నాటకాల్లో వేషాలు వేశాను. టీటీడీ కార్యక్రమాల్లోకూడా నేనునాటకాలు వేస్తాను. మా గ్రామంలో 20 మంది కళాకారులను తయారు చేశాను. చెంగాళమ్మ నాట్యమండలిని 2007లో స్థాపించాను. నాకు టీడీపీ పాలనలో కళాకారుల పెన్షన్ నెలకు రూ.3వేలు వచ్చేది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే నా పెన్షన్ నిలిశారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగి నా పట్టించుకోవడం లేదు.

- పకీరయ్య, వేముగుంటపాలెం

### ఇళ్లస్థలాల మంజూరులో పక్షపాతం

మా కాలనీలో సిసి రోడ్లు లేవు, ఇళ్లస్థలాల మంజూరులో పక్షపాతం చూపించారు, కాలనీలో 150మంది ఇళ్లులేనివారు ఉంటే ఒక్కరికీ కూడా ఇంటిస్థలం ఇవ్వలేదు. అర్హత ఉన్నవారిని వదిలి ఇష్టారాజ్యగా వైసిపి వారికి ఇచ్చుకున్నారు. డ్రైన్లు లేవు, మురుగునీరు రోడ్లమీద ఉన్నాయి.

- రాణి, గుణపాటిపాలెం ఎస్సీ కాలనీ

### వీధి దీపాలు లేక చీకట్లో తిరుగుతున్నాం

నా పేరు జ్యోతి, మాది తిమ్మారెడ్డి వాగు గ్రామం. గ్రామంలో వీధిలైట్లు చెడిపోయి, వీధులన్నీ చీకటిమయంగా ఉంటున్నాయి. పొలాలు పక్కనే ఉండడంవల్ల విషపురుగులు ఇళ్లలోకి వచేస్తున్నాయి. కొన్నిసార్లు విషపురుగులు బారిన పడుతున్నాం. అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు లేక వర్షాకాలం ఇబ్బందులు పడుతున్నాం. గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి గుంటలమయంగా ఉంది. నాలుగేళ్లుగా ఎంతమందికి చెప్పినా పట్టించుకోవడం లేదు.

- జ్యోతి, తిమ్మారెడ్డివాగు గ్రామం.

### పారిశుద్ధ్యాన్ని గాలికొదిలేశారు!

గ్రామంలోని ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉంది. ఇంటర్నల్ సీసీ రోడ్లు నిర్మించడంలేదు. గ్రామంలో పారిశుధ్యాన్ని గాలికొదిలేశారు. డ్రైనేజీలు లేక మురుగు నీరు రోడ్లపై నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు, నాయకులకు నాలుగేళ్లుగా చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు.

- రజిని, పెళ్ళకూరు.



చైతన్యరథం

## జగన్ పాలనలో...

# నరకం చూస్తున్న జనం!





సూళ్లూరుపేట: నాలుగేళ్లుగా జగన్ పాలనలో జనం నరకం అనుభవిస్తున్నారు, టిడిపి హయాంలో ఇళ్లు కట్టుకున్న పేదలకు సైకో జగన్ బిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్నాడు, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం అన్నమేడు గ్రామస్తులతో నిర్వహించిన రచ్చబండలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 63వేల మెజారిటీ తో గెలిచిన సూళ్లూరుపేట శాసనసభ్యుడు కనీసం రైతు భరోసా ఇప్పించలేని దుస్థితిలో ఉన్నారు. జగన్ పాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగన్ చెత్త పాలన కారణంగా రైతు ఆత్మహత్యల్లో ఏపి నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది రూ.20 వేలు ఇచ్చి రైతుల్ని ఆదుకుంటాం. గతంలో ఇచ్చినట్టే సబ్సిడీ లో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. కోర్టు దొంగ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నా ఉమ్మడి నెల్లూరు జిల్లా రైతులకి న్యాయం జరగలేదు.

### ముద్దులతో జనం పడిపోయారు!

జగన్ ముద్దులు, ఒక్క ఛాన్స్‌కి ప్రజలు పడి పోయారు. ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. నిరుద్యోగ యువతకు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.3 వేలు అందిస్తాం. నెల్లూరు జిల్లా కి టిడిపి హయాంలో 73 కంపెనీలు వచ్చాయి 33 వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగాలు వచ్చాయి. బాబు ని చూస్తే కంపెనీలు గుర్తొస్తాయి...జగన్ ని చూస్తే జైలు గుర్తొస్తుంది. జగన్ ఇసుక దోపిడి ఆదాయం రోజుకి రూ.3 కోట్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక విధానాన్ని మారుస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విచ్చలవిడి ఇసుక తవ్వకాలకు చెక్ పెడతాం. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతి ఇంటికి వాటర్ గ్రిడ్ పథకం ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. 10 కి 10 సీట్లు ఇస్తే వైసిపి నాయకులు ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చేసింది ఎంటి? అవే సీట్లు మాకు ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. చెయ్యకపోతే చొక్కా పట్టుకొని నిలదీయండి.

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, పిల్ల కాలువలు తవ్వి ప్రతి ఎకరానికి నీరు అందిస్తాం. చెరువుల్లో పూడిక తీస్తాం.





### మోటార్లకు మీటర్లు పెడితే పగులగొట్టండి

కరెంట్ బిల్లులు కట్టక భూసార పరీక్ష కేంద్రాలు జగన్ ప్రభుత్వం లో మూతపడ్డాయి. టిడిపి అధికారంలోకి భూసార పరీక్షలు చేసి సూక్ష్మ పోషకాలు ఇచ్చాం, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు లాంటి పనిముట్లు అందజేసాం. జగన్ మోటార్ల కు మీటర్లు పెడుతున్నాడు. రైతులు మీటర్లు పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు. రూ.200 పెన్షన్‌ని రూ.2000 వేలు చేసింది చంద్రబాబు గారు. పెళ్లి కానుక, పసుపు కుంకుమ, పండుగ కానుకలు ఇచ్చింది చంద్రబాబు. జగన్ పన్నులు పెంచి ప్రజల్ని పీడిస్తున్నాడు. కరెంట్ ఛార్జీలు 9సార్లు పెంచాడు. ఆర్టీసి ఛార్జీలు 3సార్లు పెంచాడు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపి దేశంలోనే నంబర్ 1. చెత్త పన్ను, ఇంటి పన్ను అంటూ బాదుడే బాదుడు.

### రచ్చబండలో అన్నమేడు గ్రామస్తుల సమస్యలు

టిడిపి హయాంలో ఇళ్లు కేటాయించారు. నిర్మాణం ప్రారంభించాం. ప్రభుత్వం మారిన తరువాత బిల్లులు ఇవ్వక ఇళ్ళ నిర్మాణం మధ్యలో ఆగిపోయాయి. రైతు భరోసా పడక కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. సాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నాం. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం లేదు. మీరు రూ.50 వేలు లోపు రుణాలు అన్ని ఒకే సారి మాఫీ చేశారు. ఆ రోజు జగన్ లక్షా యాభై వేలు ఒకే సారి చెల్లించాలి అని డిమాండ్ చేసాడు. వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి జగన్ కి నాలుగేళ్లు పట్టింది. ఇంకా చెయ్యలేదు. మీరు చేసింది చెప్పుకోవడం లో ఎందుకు ఫెయిల్ అవుతున్నారు అంటూ లోకేష్ ని ప్రశ్నించిన ఒక రైతు. అమ్మ ఒడి పథకం అందరికీ అందడం లేదు. కరెంట్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయి అంటూ సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. ఇసుక దొరక్క ఇబ్బంది పడుతున్నాం.



### కష్టాలు చూశాను... కన్నీళ్లు తుడుస్తాను!

మీ కష్టాలు చూసాను... కన్నీళ్లు తుడుస్తాను. అందుకే మహానాడులో మహాశక్తి పథకాన్ని ప్రకటి చాం. ఆడబిడ్డ నిధి కింద 18ఏళ్లు నిండిన మహిళ లకు ప్రతినెలా రూ.1500. తల్లికి వందనం పేరు తో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకి సహాయం. ముగ్గురు పిల్లలు ఉంటే రూ.45 వేలు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీచేస్తాం. మహిళలకు ఉచితంగా ఆర్టీసి బస్సు ప్రయాణం కల్పిస్తాం. ఒకే సంతకంతో రూ.50వేల రైతు రుణా లు మాఫీ చేసింది చంద్రబాబు గారు. చేసి చెప్పు కోవడంలో మేము విఫలం అయ్యాం. జగన్ రూ.750 పెన్షన్ పెంచడానికి నాలుగేళ్లు పట్టింది. ఇంకా వెయ్యి రూపాయలు పెంచలేదు. అలాంటి జగన్ అనాడు ఒకేసారి లక్షా యాభై వేల రుణ మాఫి చెయ్యాలని డిమాండ్‌చేసాడు. జగన్ 6 లక్షల పెన్షన్లు కట్‌చేశాడు. అనేక నిబంధనలు పెట్టి అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తున్నాడు.

చైతన్యరథం

# జగన్ అండ్ కోకు దోచుకోవడం తప్ప ప్రాజెక్టుల నిర్వహణపై శ్రద్ధలేదు





## వేముగుంటపాలెం గ్రామస్తులు

సూళ్లూరుపేట నియోజకవర్గం వేముగుంటపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం స్వర్ణముఖి నదిని ఆను కొని ఉండటంతో వర్షాకాలంలో వరదనీరు గ్రామంలోకి వస్తోంది. ముంపునివారణకు స్వర్ణముఖి నది పొర్లుకట్టకు మరమ్మతులు చేపట్టాలి. శ్మశానానికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉంది, మరమ్మతులు నిర్వహించాలి. కరెంటులేని సమయంలో తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నాం, బోర్లు ఏర్పాటుచేయాలి. మా గ్రామంలో సమస్యల పరిష్కారానికి మీ వంతు సహకారం అందించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్ అండ్ కోకు దోచుకోవడం తప్ప ప్రాజెక్టుల నిర్వహణపై శ్రద్ధలేదు. వైసిపి ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో స్వర్ణముఖి నది పొర్లుకట్ట నాసిరకంగా నిర్మించడంతో తరచూ మరమ్మతులకు గురవుతోంది. జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా అన్నమయ్య డ్యామ్, పులిచింతల, గుళ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పొర్లుకట్ట మరమ్మతులు చేపట్టి ముంపు బెడద నివారిస్తాం. గ్రామాల్లో వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి, 24/7 తాగునీరు అందజేస్తాం. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజి, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి గత వైభవం తెస్తాం.

## వేముగుంటపాలెం కాలువగట్టు వాసులు

సూళ్లూరుపేట నియోజకవర్గం వేముగుంటపాలెం కాలువగట్టు వాసులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలువగట్టు సమీపంలో కూచివాడపాలెం పంచాయితీ పరిధిలోని స్వర్ణముఖి నదిలో ఇసుకరీచ్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. వేముగుంటపాలెం, కాలువగట్టు, మడపాలెం, కూచివాడపాలెం, కూచివాడ, చిలమత్తూరు గ్రామాల ప్రజలు బోర్లపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం. దీనివల్ల నదీతీర ప్రాంతంలో సాగునీరు, తాగునీరు ఉప్పునీరుగా మారి వ్యవసాయ భూములు బీళ్లుగా మారి, వలసలకు దారితీసే అవకాశముంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలను నిలిపివేయించి, చెక్ డ్యామ్ నిర్మాణం ద్వారా మా పొలాలకు నీరందించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క జగన్ అండ్ కో ఇసుకపై రూ.10వేల కోట్లు దోచు కున్నారు. అడ్డగోలుగా నదుల్లో ఇసుక తవ్వకాలు జరిపి కర్నాటక, తమిళనాడుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నదీతీర ప్రాంతాల్లో ప్రజలు తాగు, సాగునీటి కష్టాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇసుక తవ్వకాలు జరపడం నిబంధనలకు విరుద్ధం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ఇసుకాసురులపై ఉక్కుపాదం మోపుతాం. స్వర్ణముఖి నదిపై చెక్ డ్యామ్ నిర్మించి తీర గ్రామాల ప్రజలకు సాగునీరు అందజేస్తాం.

## మడఫలం గ్రామస్తులు

సూళ్లూరుపేట నియోజకవర్గం మడఫలం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాల్వగట్టు గ్రామం నుండి స్వర్ణముఖి నదిలో రాజీవ్ టెక్నాలజీ మిషన్ స్కీమ్ ద్వారా గతంలో రెండు బావులు ఏర్పాటుచేశారు. వీటి ద్వారా 50 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతోంది. స్వర్ణ ముఖి నదినుంచి అడ్డగోలుగా ఇసుక తరలించడం వల్ల బావుల్లో నీరు ఇంకిపోయి, తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదముంది. స్వర్ణముఖి నదినుంచి పులి కాలువ ద్వారా నాయుడుపేట, చిట్టమూరు, వాకాడు మండలాల్లోని 30 గ్రామపంచాయితీ చెరువుల ఫిల్టర్ పాయింట్లకు కలిపి, 50వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. స్వర్ణముఖి నదిలో ఇసుక రీచ్ ఏర్పాటుచేయడం వల్ల నది కోతకుగురై కాల్వలకు నీరందడం లేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టి, కూచివాడపాలెం వద్ద చెక్ డ్యామ్ నిర్మించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్ అండ్ కో ఇసుక దాహంతో లక్షలాది ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెడుతున్నారు. జగన్ ముఠా ఇసుక దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టు కుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలను క్రమబద్ధీకరిస్తాం. నదీతీర ప్రాంతంలో సాగు,తాగునీటి వనరులకు ఇబ్బంది కలిగించే ఎటువంటి తవ్వకాలను జరగనీయం. కూచివాడపాలెం వద్ద చెక్ డ్యామ్ నిర్మించి తీర ప్రాంత వాసులకు సాగు, తాగునీరు అందిస్తాం.

## గుణపాటిపాలెం గ్రామస్తులు

గూడురు అసెంబ్లీ నియోజకవర్గం గుణపాటి పాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. స్వర్ణముఖి నదిలో నిబం ధనలకు విరుద్ధంగా 20మీటర్ల లోతున ఇసుకను అక్రమంగా తవ్వి పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీనివల్ల 30 గ్రామాలకు తాగునీరు, 15 గ్రామాలకు సాగునీటి సమస్య ఏర్పడతోంది. దీనివల్ల గ్రామాల్లో నివసించే ప్రజలు పనుల కోసం పొరుగు ప్రాంతాలకు వలసలు వెళ్లే పరిస్థితుల నెలకొన్నయి. ప్రస్తుత ట్రాక్టర్ ఇసుక 10వేల రూపాయలకు చేరడంతో సామాన్య ప్రజలు ఇళ్లు నిర్మించుకునే పరిస్థితి లేదు. మా గ్రామంలో సైడ్ కాల్వలకు ఎటువంటి మరమ్మతులు చేయకపోవడంతో శిథిలమైపోయాయి. స్వర్ణముఖి నదిలో వర్షాకాలంలో నీటిప్రవాహం ఉంటుంది, నది పై చెక్ డ్యామ్ నిర్మిస్తే 30 గ్రామాలకు తాగునీరు, 15 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారమవుంది. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధనదాహంతో కోట్లాది ప్రజలు ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టవిరుద్ధ ఇసుక తవ్వకా లపై స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. తాడేపల్లి ప్యాలెస్ టార్గెట్లతో కడప జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలో పలువురు ఆత్మహత్యా యత్నం కూడా చేశారు. గత ప్రభుత్వ హయాంలో నీరు-ప్రగతి కార్యక్రమంలో రూ.18,265 కోట్లు వెచ్చించి చెరువుల్లో పూడికతీత, చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి నీటివనరుల పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ ఇసుక తవ్వకాలపై ఉక్కుపాదం మోపి, నదీ జలాలను పరిరక్షిస్తాం. స్వర్ణముఖి నదిపై చెక్ డ్యామ్ ల నిర్మాణం చేపట్టి తీరప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

## ఉప్పలమర్రి గ్రామస్తులు

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఉప్పలమర్రి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1984లో అప్పటి ప్రభుత్వం మాకు ఇళ్లస్థలాలు ఇచ్చింది. అప్పట్లో ఉప్పలమర్రిలో 75 ఎస్సీ, 75 బిసి కుటుంబాలు ఉండేవి. ప్రస్తుతం మా గ్రామ జనాభా మూడింతలైంది. ఇళ్లస్థలాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు ఇళ్లస్థలాలు ఇప్పించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్ అధికారంలోకి వచ్చాక పేదల సెంటుపట్టా పేరుతో వైసిపినేతలు రూ.7వేల కోట్లు దోచుకున్నారు. పేదలకు అవాసయోగ్యంకాని సుదూర ప్రాంతాల్లో పనికిరాని ఇళ్లస్థలాలను ఇచ్చి దారుణంగా మోసగించారు. ఇచ్చిన స్థలాలను కూడా వైసిపి నేతల బంధువులు, వారి అనుచరగణానికే ఇచ్చుకున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 12.75లక్షల ఇళ్లు నిర్మిస్తే, జగన్ నిర్మించింది కేవలం 5 మాత్రమేనని కేంద్రం పార్లమెంటు సాక్షిగా చెప్పింది. ఇళ్ల నిర్మాణం విషయంలో జగన్మోహన్ రెడ్డి చెప్పేమాటలకు, చేసే పనులకు ఏమాత్రం పొంతనలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలతోపాటు ఇళ్లు నిర్మించి ఇస్తాం.







చైతన్యరథం

## నాలుగేళ్ల నరకం
## ఇది రాష్ట్రమా... రావణ కాష్టమా

**వరుసగాజరుగుతున్న నేరాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్**

రాష్ట్రంలో జరుగుతున్న ఘోరాలు, నేరాలపై ప్రభుత్వాన్ని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నిలదీశారు. ఆ మేరకు ట్విట్టర్‌లో సోమవారం ఒక వీడియో పెట్టారు. రెండు నిముషాల ఈ వీడియోలో పలు ఘటనలు ప్రస్తావిస్తూ ఇది రాష్ట్రమా... రావణ కాష్టమా అని ప్రశ్నించారు. రేపల్లెలో విద్యార్థి సజీవ దహనం, ఏలూరులో మహిళపై యాసిడ్ దాడి ఘటనలను, మచిలీపట్నం, నెల్లూరులలో జరిగిన అత్యాచారాల ఘటనలను ప్రస్తావిస్తూ వీడియోలో ప్రశ్నలు సంధించారు. ఆయా నేరాల్లో అధికారపార్టీ నేతల అకృత్యాలపై సీఎం జగన్ మౌనాన్ని వహించటంపై నిలదీశారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఒక్క ఘటనపైనా జగన్ సీరియస్‌గా స్పందించక పోవడాన్ని చంద్రబాబు తప్పు పట్టారు. జగన్ చెప్పుకుంటున్నట్లు ప్రజల బిడ్డ కాదు... ప్రజల ప్రాణాలకు వెలకట్టే పెత్తందారు అని విమర్శించారు.

## రెడ్డి గోవిందరావు మృతి బాధాకరం

**- నందమూరి బాలకృష్ణ సంతాపం**



స్వర్గీయ నందమూరి తారకరామారావుకి అత్యంత సన్నిహితుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్‌రెడ్డి గోవిందరావు అకాల మరణం బాధాకరమని హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ సంతాపం ప్రకటించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరుకు చెందినరెడ్డి గోవిందరావు డిసిఎంఎస్ చైర్మన్‌గా గ్రామీణ ప్రాంత సమస్యల పరిష్కారానికి, తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడుగా సర్పంచుల సమస్యలపై చేసిన పోరాటం చిరస్మరణీయం. గ్రామీణ సమస్యలు, ప్రజా సమస్యలపై నిత్య పోరాటం చేసే గోవిందరావు లాంటి మహనీయుడిని కోల్పోవడం తీరనిలోటు. వారి కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి. గోవిందరావుగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని ఒక ప్రకటనలో బాలకృష్ణ పేర్కొన్నారు.

## వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలను పూర్తిగా గాలికొదిలేసింది

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం యల్లశిరి గ్రామ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో ఎక్కువగా రజకులు ఉన్నారు,వారికి దోబీఘాట్ నిర్మించాలి. యల్లశిరి చెరువు కలుజు సప్లయ్ ఛానల్‌కు మధ్యలో రహదారిపై బ్రిడ్జి ఏర్పాటుచేయాలి.గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుచేయాలి. మాగ్రామంలో 200గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. యల్లశిరి చెరువులో చేపలవేట హక్కును గిరిజన సంక్షేమ సొసైటీకి అప్పగించాలి. యల్లశిరి మేజర్ చెరువు కింద 20గ్రామాల రైతులు వ్యవసాయం చేస్తున్నారు. యల్లశిరి మేజర్ చెరువును రిజర్వాయర్‌గా మార్చి సాగునీరు అందించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో మౌలిక సదుపాయాలను పూర్తిగా గాలికొదిలేసింది. బిసి, ఎస్సీ, ఎస్టీల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఆ వర్గాలనే జగన్ నిర్లక్ష్యం చేస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యల్లశిరిలో రజకులకు దోబీ ఘాట్ నిర్మిస్తాం, యల్లశిరి చెరువులో గిరిజనుల కు చేపలవేటకు అవకాశం కల్పిస్తాం. చెరువును అభివృద్ధి చేసి రైతులకు సాగునీరు అందజేస్తాం, కలుజు సప్లయ్ ఛానల్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపడతాం.

# లోకేష్ సమక్షంలో టిడిపిలోకి భారీగా చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యువనేత**



సూళ్లూరుపేట నియోజకవర్గంలో యువగళం వైసిపి శిబిరాన్ని షేక్ చేస్తోంది. నియోజకవర్గంలో నారాలోకేష్ పాదయాత్ర చేస్తున్న నేపథ్యంలో సోమవారం వైసీపీకి చెందిన 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అన్నమేడు యువగళం క్యాంపు సైట్ లో యువనేత లోకేష్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ ముఖ్య నాయకులు తడ మాజీ ఎంపీపీ రమేష్, నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్, రోసనూరు గ్రామ మాజీ సర్పంచ్ సత్యంరాజు, నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, వేమగుంట గ్రామానికి చెందిన వైసీపీ కీలక నాయకుడు డి.శ్రీనివాసులు రెడ్డి తమ అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచకాలను ఆ పార్టీ వారే భరించలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు టిడిపిలోకి వచ్చేవారెవరినైనా ఆహ్వానిస్తామని చెప్పారు. వైసీపీ దుర్మార్గాలను నిరసనగా పార్టీలోకి వచ్చిన నాయకులను యువనేత అభినందించారు.

## జన్మనిచ్చింది తల్లిదండ్రులు..
# జ్ఞానం పంచింది ఎన్టీఆర్ మోడల్ స్కూల్

**లోకేష్‌ని కలిసి కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పూర్వ విద్యార్థి కరుణాకర్**



తనకి జన్మనిచ్చింది తల్లిదండ్రులైతే, జ్ఞానం ఇచ్చింది ఎన్టీఆర్ మోడల్ స్కూల్ అని నల్ల మాకల కరుణాకర్ అంటున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తనకి చేసిన సాయం జీవితాంతం మరువలేనని, ఆ మహానుభావుడు దయవల్ల తాను ఇప్పుడు సొంతూరు దగ్గర్లోనే నెలకి 50 వేల జీతం తీసుకునే ఉద్యోగం చేస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి తనకి చేసిన సాయానికి నారా లోకేష్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లూరు జిల్లా ఓజిలి మండలం మనవాలి గ్రామానికి చెందిన టిడిపి నేత నల్లమాకల కస్తూరయ్యపై రాజకీయ ప్రత్యర్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఇంటి పెద్ద మంచానపడటంతో నలుగురు పిల్లలు చదువులు ప్రశ్నార్థకమయ్యాయి. టిడిపి అధినేత చంద్రబాబు 2007లో కరుణాకర్ ని ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో చేర్పించగా అక్కడే ఇంటర్ పూర్తి చేశారు. గుంటూరు నలందలో బీటెక్ అయ్యాక, శ్రీసిటీలోని కెలోగ్స్ ఫుడ్ ఫ్యాక్టరీలో ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ జాబ్ సంపాదించారు. మెరుగైన జీతంతో ఇప్పుడు కుటుంబ బాధ్యతల్ని కూడా కరుణాకర్ చూస్తున్నారు. తనలాగే ఎంతో మందిని తెలుగుదేశంపార్టీ, చంద్రబాబునాయుడు గారు విద్యావంతులుగా తీర్చిదిద్దారని, ఇదే స్ఫూర్తితో తాను నిరుపేద పిల్లలకి సాయం అందించి తెలుగుదేశం పార్టీ లక్ష్యాన్ని నెరవేరుస్తానని కరుణాకర్ చెబుతున్నారు. ఏడాదికి లక్షలు ఫీజు చెల్లించేవారితో సమానంగా తనకూ ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పి, భోజన వసతి కల్పించి, ఉన్నతోద్యోగిగా తీర్చిదిద్దిన ఎన్టీఆర్ మోడల్ స్కూల్, అందులో చేరే అవకాశం కల్పించిన నారా చంద్రబాబునాయుడు గారి ఆశయసాధనకి కృషి చేసి రుణం తీర్చుకుంటానంటున్నారు కరుణాకర్.

## ఆక్రమణలను తొలగించి, యథావిధిగా సప్లయ్ చానల్ ఏర్పాటు చేస్తాం

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం పెళ్లకూరు గ్రామ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. పెళ్లకూరు చిట్టిగుంట చెరువు సప్లయ్ ఛానల్‌కు సంబంధించి పుల్లి కాల్వ నుంచి 2 కి.మీ. పొడవున గత ప్రభుత్వంలో నీరు చెట్టుకింద పనులు చేశాం. ఆ బిల్లులు పెండింగ్‌లో ఉండగానే వైసిపినాయకులు చెరువు, కాల్వలను చదును చేసి అక్రమంగా సాగుచేస్తున్నారు. దీనిని మేం ప్రతిఘటిస్తే దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక రైతులకు ఉపయోగపడే విధంగా చెరువు, సప్లయ్ చానళ్లలో అక్రమణలను తొలగించాల్సిందిగా కోరుతున్నాం. పెళ్లకూరులో 1983లో నిర్మించిన తుపాను భవనం శిథిలావస్థలో ఉంది, దానిని పునర్నిర్మించాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొండలు, గుట్టలు, వాగులు, వంకలన్నీ మాయమై పోతున్నాయి. వైసిపి దొంగల అరాచకాలను అడ్డుకున్నవారిపై దాడులు చేయడం నిత్య కృత్యంగా మారింది. గ్రామప్రజల సాగునీటి అవసరాలకు ఉపయోగపడే చెరువు, సప్లయ్ చానళ్లను ఆక్రమించడం దుర్మార్గం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్రమణలను తొలగించి, యథావిధిగా సప్లయ్ చానల్ ఏర్పాటుచేస్తాం. శిథిలావస్థలో ఉన్న తుపాను భవనాన్ని పునర్నిర్మిస్తాం.

చైతన్యరథం























చైతన్యరథం

# మాలల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

**◆జగన్ ధృతరాష్ట్ర కౌగిలిలో దళితులు విలవిల ◆ అంతులేని దమనకాండ**

**◆ అన్ని విధాలుగా అణచివేత ◆ ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం**


**◆రూ.33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ నిధులు దారి మళ్లింపు**

వైసీపీ నాలుగేళ్ల పాలనలో దళిత జాతికి, ముఖ్యంగా మాలలకు జరిగిన అన్యాయం గత 40 ఏళ్లలో ఎన్నడూ జరగలేదు. సీఎం జగన్‌ది దళితుల పట్ల నవ్వుతూ కౌగిలించుకుని నుగ్గు చేసే తరహా ధృతరాష్ట్రుడి కౌగిలి. తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి దళితుల్ని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణచివేస్తున్నారు. దళిత అభ్యున్నతి, ఆర్థిక, సామాజిక ప్రగతి కోసం టీడీపీ హయాంలో అమలు చేసిన భూమి కొనుగోలు పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకం లాంటి 27 సంక్షేమ పథకాలు రద్దు చేసి దళితులను వంచించారు. దశాబ్దాల నుంచి దళితులు సాగుచేసుకుంటున్న 12,000 ఎకరాల అసైన్డ్ భూములు బలవంతంగా లాక్కుని రోడ్డున పడేశారు. నాలుగేళ్లలో రూ.33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ రాజ్యాంగబద్ధ నిధులను దారిమళ్లించారు. 4 లక్షల మంది దళిత సోదరులకు టీడీపీ హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించిన జగన్ విదేశీ విద్యగా మార్చి డాక్టర్ అంబేద్కర్‌ను అవమానపరిచారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టారు. వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తుకు ఒక భరోసా. సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబు నాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే జగన్ దాన్ని రద్దు చేశాడు. 7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవా కార్ల పథకం రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ. లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు. 15 దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారు. కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్‌ను ఏళ్ల తరబడి జైలుపాలు చేశారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మృతుల్లో 12 మంది దళితులే. ప్రభుత్వ సలహాదారులు, రాజ్యసభ సభ్యుల నియామకంలో దళితులకు అన్యాయం చేశారు. సలహాదారులుగా దళితులకు తగిన అర్హతలు లేవంటూ అసెంబ్లీ సాక్షిగా అవమానించారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం రావణకాష్టంలా మారింది. నాలుగేళ్లలో దళితులపై దమనకాండకు అంతే లేకుండా పోయింది. సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలోనే దళితులకు రక్షణ లేదు. సీఎం ఇంటికి 7 కి.మీ దూరంలో నాగమ్మ అనే దళిత మహిళపై అత్యాచారం జరిగితే కనీసం ముఖ్యమంత్రి మీడియా ద్వారా కూడా స్పందించలేదు. సింహాద్రిపురం మండలంలో జంద్యాల కృష్ణయ్యను వైసీపీ కార్యకర్తలు గ్రామ బహిష్కరణ చేసి కుటుంబాన్ని వేధించారు. పింఛన్ కోసం వచ్చిన కృష్ణయ్యను దారుణంగా హత్య చేశారు. కనీసం తన నియోజకవర్గంలో జరిగిన ఘటనలపై కూడా సీఎం నోరు మెదపకపోవటం సిగ్గుచేటు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడు సుబ్రమణ్యంని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినా చర్యలు లేవు. దళితులపై నిత్యం దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా... కనీసం దళిత హోంమంత్రి, మంత్రులు స్పందించకపోవటం దుర్మార్గం. నెల్లూరు నారాయణపై దొంగతనం నిందవేసి స్టేషన్‌లో చిత్రహింసలకు గురిచేసి హత్మహత్య చేసుకునేలా చేశారు. కావలి కరుణాకర్ వైసీపీ నేతలు కేతిరెడ్డి జగదీష్ రెడ్డి, సురేశ్ రెడ్డిల వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. దోమతోటి విక్రమ్ హైదరాబాద్‌లో పనిచేసుకుంటున్న కిరణ్ పిలిపించి దారుణంగా హత్య చేశారు. చీరాల కిరణ్ మాస్క్ పెట్టుకోలేదని పోలీసులు కొట్టి చంపారు. డాక్టర్ సుధాకర్‌కరోనా మాస్కులు అడిగినందుకు మానసిక రోగిని చేసి, చనిపోయేలా చేశారు. నెల్లూరు ఉదయగిరికి చెందిన దళిత యువతి అనూష అత్యాచారం, హత్యకు గురైంది. మద్యం ధరలపై ప్రశ్నించినందుకు ఓం ప్రతాప్ ను హత్య చేసి ఆత్మహత్యగా సృష్టించారు. ఇసుక దందాను ప్రశ్నించినందుకు వర ప్రసాద్‌కు శిరోముండనం చేశారు. మహిళ డాక్టర్ డాక్టర్ అనితా రాణిని వైకాపా నేతలు నిర్బంధించి, వేధించి, అసభ్యపదజాలంతో దూషించారు. సీఎం నివాసానికి కూతవేటు దూరంలో దళిత యువతిపై సామూహిక అత్యాచారం చేసిన కేసులో ముఠానాయకుడు వెంకటరెడ్డిని ఏళ్లు గడుస్తున్నా అరెస్టు చేయలేదు.

రాజకీయ కక్ష సాధింపుల కోసం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జగన్ దుర్వినియోగం చేస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో అత్యాచారానికి గురైన దళిత మహిళ కుటుంబానికి న్యాయం చేయమని అడిగేందుకు వెళ్లిన దళిత నేతలు వంగలపూడి అనిత, ఎం.ఎస్.రాజుపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. రాజధానిలో దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి 20 రోజులు జైల్లో వేశారు. పూతలపట్టు నియోజకవర్గం వేపనపల్లిలో ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఎమ్మెల్యేను ప్రశ్నించిన యువకుడు సహా అతనికి అండగా నిలిచిన మరో తొమ్మిది మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. వైసీపీ అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన దేవినేని ఉమా, బీసీ జనార్ధన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి, దగ్ధం ఘటనలో ప్రశ్నించిన టీడీపీ నేతలు కొమ్మారెడ్డి పట్టాభిరాం, బీసీ నేత వీరంకి గురుమూర్తి సహా 60మందిపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్పపై అక్రమంగా అట్రాసిటీ కేసు పెట్టారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేయడమే కాకుండా, నారా లోకేశ్, పర్చూరు అశోక్ బాబులపై అట్రాసిటీ కేసులు పెట్టారు (దాడి సమయంలో హైదరాబాద్‌లో ఉన్నా అక్రమ కేసు పెట్టారు). ఇలా ఎందరిపైనో అక్రమంగా అట్రాసిటీ చట్టం కింద అక్రమ కేసులు పెట్టి అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేశారు.

## దళిత బాంధవుడు చంద్రన్న- పేదల పెన్నిది చంద్రన్న



అంటరానితనం, దళితులపై వివక్ష, వారి వెనుకబాటుపై అధ్యయనానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను 2001లో చంద్రబాబు నియమించారు. ఆ కమిటీ చేసిన 42 సిఫారసులు అమలు కోసం 18 జీఓలును విడుదల చేసిన దళితబాంధవుడు చంద్రన్న. జి.ఓ నం. 105 - తీసుకొచ్చి అంటరాని తనం, దళితులపై అత్యాచారాల నిరోధం. జి.ఓ నం.107- అత్యాచారాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో జిల్లా మానిటరింగ్ కమీటీ ఏర్పాటు చేశారు. జి.ఓ నం. 108- అత్యాచారం జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీ లు సదర్శించి సమాక్షించాలి. జి.ఓ నం.109 - నేరస్తులను శిక్షించేందుకు 10 సంవత్సరాల అనుభవం ఉన్న న్యాయమూర్తులతో ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు. జి.ఓ నం. 117 - అత్యాచార బాధితులకు నష్టపరిహారం. ఎస్సీ రిజర్వేషన్లను 14 శాతం నుంచి 15 శాతంకు, ఎస్టీ రిజర్వేషన్లను 4 శాతం నుంచి 6 శాతంకు పెంచింది ఘనత టిడిపిదే. ఎన్టీఆర్ కన్వీనర్ గా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అంబేద్కర్‌కు భారతరత్న అవార్డు ఇచ్చింది. జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్ గా, ప్రతిభాభారతిని శాసనసభ స్పీకర్ గా చేసింది చంద్రబాబు నాయుడే. కేఆర్ నారాయణను రాష్ట్రపతిగా ప్రతిపాదించింది కూడా చంద్రబాబు నాయుడే. మహేంద్రనాధ్‌ను తొలి దళిత ఆర్థిక మంత్రిగా ఎన్టీఆర్ చేశారు. తొలి దళిత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కాకి మాధవరావుని చంద్రబాబు నియమించారు. భూమి కొనుగోలు పథకం, గృహ నిర్మాణంలో దళితులకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టింది ఘనత చంద్రబాబు నాయుడుదే. అంబేద్కర్ విదేశీ విద్య పెట్టి దళితుల్ని విదేశాలకు పంపిన వ్యక్తి చంద్రబాబునాయుడు. దళిత యువకులకు ఇన్నోవా కార్లు ఇచ్చి స్వంత కాళ్లపై నిలబెట్టారు. 7 డిఎస్సీలు నిర్వహించి వేలాది మంది దళితుల్ని ఉపాధ్యాయులుగా చేశారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంతో పాటు లైబ్రరీ, కన్వెన్షన్ హాలు, స్మృతివనం ఏర్పాటు పనులు ప్రారంభించారు. తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం దానిని అర్ధంతరంగా నిలిపివేసింది. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు పెట్టింది, రెసిడెన్షియల్ స్కూళ్లు విస్తృతం చేసింది చంద్రబాబు నాయుడే. దళిత సంక్షేమం టీడీపీ పాలనతోనే సాధ్యం. దళుల్ని ఆర్థింగా, సామాజికంగా, రాజకీయంగా అణచి వేస్తున్న జగన్ కి దళితులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

# జగన్ రెడ్డి నిర్వాకం.. భవిష్యత్తు అంధకారం

1888లో న్యాయవాద విద్యనభ్యసించటం కోసం పడవలో 25 రోజులు ప్రయాణం చేసి మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ లండన్ చేరుకున్నారు. అంటే 600 గంటలు. అదే ప్రయాణానికి విమానయానంలో నేడు పట్టే సమయం కేవలం 7 గంటలు. ఇటీవల ప్రవేశ పెట్టబడిన వందే భారత్ రైలు ద్వారా విశాఖపట్నం వాసి పొద్దున్నే బయలుదేరి విజయవాడలో పని చూసుకుని రాత్రికి తిరిగి ఇంటికి చేరవచ్చు. రవాణా రంగంలో ఇటువంటి విప్లవాత్మక మార్పుల ద్వారా మానవ జీవన సౌలభ్యం పెరగటంతోపాటు... ఇతోధికంగా మానవ వనరుల ఉత్పాదకత కూడా ఎన్నో రెట్లు పెరుగుతుంది. అదే విధంగా కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన కంప్యూటర్లు, సెల్ ఫోన్ల ద్వారా జీవన విధానమే మారిపోయింది. నాణ్యతతో కూడిన ఆస్పత్రులు, విద్యా సంస్థల వల్ల మానవ వనరుల సమర్థత, కౌశలం పెరిగి ఆర్థిక ప్రగతి వేగం పుంజుకుంటుంది. ఇటువంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే మౌలిక వసతుల అభివృద్ధిపై చేసే ఖర్చును మూలధన వ్యయంగా పిలుస్తారు. ప్రపంచమంతటా ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగాలు ఈ విషయంపై దృష్టి సారిస్తున్నాయి. అయితే...రివర్స్ గేర్‌లో నడిచే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మాత్రం దీనికి పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దీని పర్యవసానంగా రాష్ట్రంలో మూలధన వ్యయం క్రమేణా క్షీణిస్తూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి దేశంలోనే అధమ స్థానానికి చేరింది. మూలధన వ్యయానికి సంబంధించి దేశంలోని 25 రాష్ట్రాలు చేసిన ప్రతిపాదనలు, వాస్తవ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని విశ్లేషించగా నవ్యాంధ్ర అందరికంటే ఆఖరున ఉన్నట్టు వెల్లడైంది. ఈ ఆర్థిక సంవత్సరానికి జగన్ రెడ్డి ప్రభుత్వం చేసిన కేటాయింపుల్లో కేవలం 23 శాతం మాత్రమే ఖర్చు చేసి తమ నిర్వాకాన్ని వెల్లడించుకుంది. విశేషమేమంటే.. 24వ స్థానంలో ఉన్న త్రిపుర బడ్జెట్ కేటాయింపుల్లో 41 శాతం ఖర్చు చేసిందంటే అధమ స్థానం దక్కించుకున్న ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. మూలధన వ్యయం (కాపిటల్ ఎక్స్ పెండిచర్) వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయాల కల్పన బహుళ ప్రయోజనాల కల్పన ద్వారా ఆర్థిక ప్రగతికి పునాదులు వేసి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. మౌలిక వసతుల రంగం ఒక శాతం వృద్ధి చెందితే ఆర్థికాభివృద్ధి కూడా ఆ మేరకు ఒక శాతం పెరుగుతుందన్నది వాస్తవం. ఈ విషయాన్ని గమనించి కేంద్ర ప్రభుత్వం మూలధన వ్యయంపై దృష్టి సారించి 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి 10 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. గతంలో ఈ కేటాయింపు జీడీపీలో రెండున్నర శాతం ఉండగా ఈ ఆర్థిక సంవత్సరానికి దాన్ని 3.3 శాతానికి పెంచటాన్ని అందరూ హర్షించారు. అయితే..రివర్స్ గేర్ నమ్ముకున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూలధన వ్యయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మౌలిక సదుపాయాలు కుదేలయ్యేలా చేశారు. దీని ఫలితాన్నే నేడు రాష్ట్రం అనుభవిస్తోంది. ఈ విషయంలో విజన్ (దార్శనికత) ఉన్న చంద్రబాబుకి ప్రిజన్ (జైలు)కు అలవాటుపడిన జగన్ రెడ్డికి ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత తెలుగుదేశం ప్రభుత్వం ఆ 5 ఏళ్లలో బడ్జెట్లలో వేసిన కేటాయింపుల్లో 83 శాతం ఖర్చు చేసి మౌలిక వసతుల ఏర్పాటుకు గట్టి ఊతాన్నిచ్చి మంచి ఫలితాలను సాధించి సంపద సృష్టించి ఎలా సంక్షేమం చేయవచ్చో చూపెట్టింది. దీనికి విరుద్ధంగా రివర్స్ గేర్ ముఖ్యమంత్రి గత నాలుగేళ్లలో బడ్జెట్ కేటాయింపుల్లో కనీసం 45 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. చంద్రబాబు హయాంలో మొదటి నాలుగేళ్లలో రూ.62,818 కోట్ల మూలధన వ్యయం చేయగా... జగన్ రెడ్డి హయాంలో వార్షిక బడ్జెట్ సగటున 60 శాతం పెరిగినా గత నాలుగేళ్లలో వాస్తవ మూలధన వ్యయం రూ. 56,662 కోట్లకు పడిపోయింది. ఈ రకమైన జగన్ రెడ్డి నిర్లక్ష్యం. నిర్వాకాలతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అంధకారమయం కావటం పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనుకనే సంక్షేమాన్ని, అభివృద్ధిని సరైన రీతిలో సమన్వయం చేస్తూ నవ్యాంధ్రను సమ్మిళిత, సమగ్ర వికాస పథంపై నడిపించగల సత్తా ఉన్న చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు మనసావాచా కోరుకుంటున్నారు.

# కలెక్టర్ల భజనావళి సిగ్గు చేటు!

గతంలో ప్రభువులను ప్రస్తుతించడానికి కొందరు రాజోద్యోగులు ఒకప్పటి రాచరిక వ్యవస్థలో ఉండేవారు.నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఐఏఎస్ అధికారులు వందిమాగధులుగా స్తోత్ర పాఠాలు వదువుతున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రపంచంలో ఏ పాలకునికీ రానటువంటి ఆలోచన అని, అలాంటిది సీఎం జగన్‌కు వచ్చిందంటూ ఆయనను జిల్లా కలెక్టర్లు పోటీలుపడి భజన చేశారు. ఎవరైనా సంతృప్తికర స్థాయిలో సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటారని, దీనికి భిన్నంగా వందశాతం సమస్యల పరిష్కారానికి నడుంకట్టిన ఏకైక పాలకుడు మీరేనంటూ జగన్ సమక్షంలోనే పొగడ్తల స్తోత్రాలతో అలరించారు. ప్రజల సమస్యలన్నీ తీరిపోయేలా జగన్‌లా ప్రపంచంలో ఏ పాలకుడూ పాలన సాగించలేదంటూ కొనియాడారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కలెక్టర్ల పొగడ్తలను తట్టుకోలేక సిగ్గులు ఒలక పోస్తూ మెలికలు తిరిగారు. అత్యున్నత మైన ఐ.ఏ.ఎస్‌ల వ్యవస్థ ఇంత దిగజారీ వ్యవహరించాల్సిన అవసరం ఏమిటో అర్థంకావడం లేదు. అఖిలభారత సర్వీస్ అధికారుల్లో విలువలు క్షీణించి ముఖ్యమంత్రికి గులాం గిరి చేస్తున్నారు. ముఖ్యమంత్రి మెప్పు కోసం అత్యున్నత వ్యవస్థను ప్రతిష్టను దిగజార్చారు. నేడు ప్రజాప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలు పరిరక్షిస్తూ, నిజాయితీతో రాజ్యాంగ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ఐ.ఏ.ఎస్‌లు, గుర్తించడం లేదు. గతంలో కూడా అధికారంలో వున్న పార్టీలకు ఐ.ఏ.ఎస్,ఐ.పి.ఎస్‌లు అనుకూలంగా వ్యవహరించడం సహజమే. కానీ ఎన్నడూ లేని విధంగా ఐ.ఏ.ఎస్‌లు జగన్ ప్రభుత్వానికి వీర విధేయత చూపించి వీర గంధాలు పూస్తున్నారు. అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ సర్వనాశం అయింది.ఆర్థికంగా దివాళా తీసింది. పాలన పరంగా చిన్నా భిన్నం అయింది.రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్‌ను బలి పెట్టిన ముఖ్యమంత్రిని ఐ.ఏ.ఎస్ అధికారులు గుడ్డిగా కీర్తించడం సిగ్గుచేటు. సొంత ప్రయోజనాల కోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత అఖిల భారత సర్వీస్ వ్యవస్థకు తలవంపులు తెస్తున్నారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం అత్యున్నత వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చారు. అసమర్థ, అరాచక పాలనతో ఆంధ్రప్రదేశ్‌ని అధోగతి పాలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కీర్తించడానికి పోటీపడిన తీరు చూస్తే కలెక్టర్లు ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏమిటో అర్థం కాదు.కలెక్టర్ల భజనకు సీఎం జగన్ రెడ్డి సైతం ఒకింత సిగ్గుపడిపోవాల్సి వచ్చింది. జగన్ పాలనలో ఐ.ఏ.ఎస్‌ల, ఐ.పి.ఎస్‌ల ప్రతిష్టకు గ్రహణం పట్టించారు.జగన్ పాలనలో పౌర సెవలు రాజకీయ సర్వీసులుగా మారిపోయిన వాస్థవాలు ఎన్నో కళ్ళకు కడుతున్నాయి.గతంలో నిబద్ధత తో నిజాయితీగా ప్రజల కోసం కష్ట పడేవారు. నాలుగేళ్లుగా పోస్టింగులు కోసం అడ్డమైన పనులు చెయ్యడానికి కూడా ఆలిండియా సర్వీస్ అధికారులు వెనకాడటం లేదు. కీలక పోస్టింగ్‌ల కోసం ప్రభుత్వానికి అడుగులకు మడుగులోత్తే వారి సంఖ్య పెరిగిపోవడంతో రాష్ట్ర ప్రయోజనాలు నేలమట్టం అయ్యాయి. అఖిలభారత సర్వీసు అధికారులకు రాజ్యాంగ నిర్మాతలు కల్పించిన హక్కులు, అధికారాలు సామాన్యమైనవి కావు. ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకొన్నా అడ్డుపడే అధికారం బిజినెస్ రూల్స్ రూపంలో ఐ.ఏ.ఎస్‌లకు దఖలు పడింది. నిబంధనలు ఒప్పుకోవంటు ముఖ్యమంత్రుల పార్మెంట్ నే సున్నితంగా తిరస్కరించిన అధికారుల శకం అంతరించి నేడు ముఖ్యమంత్రి ఆదేశాలను గుడ్డిగా సమర్థించి ఆంధ్రప్రదేశ్ అధోగతిలో బాగస్వాములయ్యారు. పౌరసేవల సివిల్ సర్వీస్ అధికారుల వ్యవహార శైలి మార్చి వ్యవస్థనే రాజకీయ సాధనం గా దిగజార్చిన వైనం తాలుకా దుష్ఫలితాలు జగన్ పాలనలో కళ్ళకు కడుతున్నాయి. ఒత్తిళ్లను ప్రతిఘటించ లేని ఐ.ఏ.ఎస్.ఐ పి.ఎస్ సర్వీస్‌లో కొనసాగడం వల్ల ఎవరికీ ప్రయోజనం? ప్రజల.రాష్ట్ర ప్రయొజనాల కొరకు కాకుండా తమ ప్రయొజనాలె పరమావధిగా వ్యవహరించడం అఖిల భారత సర్వీస్ వ్యవస్థకే అవమానకరం. ముఖ్యమంత్రికి గులాంగిరి చెసే బదులు ప్రజలకు. విధేయులుగా వుంటే ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులను ఎవరూ ఏమి చెయ్యలెరు.వారి ప్రతిష్ట కూడా పెరుగుతుంది. ముఖ్యమంత్రి ఆదేశాలకు తలొగ్గి గాను గెద్దుల్లా పని చేస్తున్నారు ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ లు అధికారులు. గతంలో ఐ.ఏ.ఎస్ అధికారులు పై పెత్తనం చెయ్యడానికి రాజకీయ నాయకులు భయపడే వారు. ఆ అధికారులు కూడా నిబద్ధత తో నిజాయితీగా ప్రజలకోసం కష్ట పడేవారు.ఇప్పుడు పోస్టింగులు కోసం అడ్డమైన పనులు చెయ్యడానికి కూడా ఆలిండియా సర్వీస్ అధికారులు వెనకాడటం లేదు. కీలక పోస్టింగ్‌ల కోసం ముఖ్యమంత్రి అడుగులకు మడుగులోత్తే వారి సంఖ్య పెరిగిపోతుంది. ముఖ్యమంత్రి చెప్పాడని నిబందనలకు విరుద్ధంగా జీఓ లు జారీ చేసే పక్షంలో అందుకు ఐ ఏ ఎస్ అధికారులు ఎందుకు?సాధారణ ఉద్యోగులు కూడా సరిపోతారు కదా? ప్రభుత్వం ఇష్టాను సారం, అడ్డగోలుగా చేసే విధాన పర నిర్ణయాలను న్యాయస్థానాలు తప్పు పడుతున్నా వాటిని వెనక్కి తీసుకోవడమో, సరిదిద్దుకోవడమో చేయకుండా వాటిని వక్రీ కరిస్తూ దొడ్డి దారిన మరో రూపంలో అమలు చెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను దిక్కరిస్తున్నందుకు ఐఏఎస్ అధికారులను కోర్టుకు పిలిపించడమే కాదు న్యాయస్థానం జైలు శిక్షలు విధించింది.తమ ఆదేశాలను లెక్క చెయ్యని అధికారులు పై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి పోయి తప్పులు చేస్తూ హైకోర్టుతో చీవాట్లు తిని,శిక్షలు వేయించుకొని అఖిలబారత సర్వీసుల వ్యవస్థను చులకచేశారు. గతంలో ఈ విధంగా ఐఏఎస్‌లు కోర్టుల్లో చేతులు కట్టుకొని నిలబడిన దాఖలాలు ఉన్నాయా? ఐ.ఏ.ఎస్ అధికారులు, అధికారుల్లా కాకుండా జగన్ జేబు సంస్థగా మారడం వల్లనే ఈ దుస్థితి. ఇప్పటికైనా సొంత ప్రయోజనాలకోసం నెలబారుగా వ్యవహరించి అత్యున్నత అఖిల భారత సర్వీస్ వ్యవస్థకు తలవంపులు తేవడం మానుకోవాలి. ముఖ్యమంత్రి మెప్పుకోసం అత్యున్నత వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చ కండి.

చైతన్యరథం

## జగన్ పాలనలో

# పాతాళానికి రాష్ట్రం

- విధ్వంసకర పాలనలో అట్టడుగు స్థానానికి పడిపోయిన మూలధన వ్యయం
- 23% ఖర్చుతో చిట్టచివరి స్థానంలో ఏపీ
- మూలధన వ్యయం ఖర్చులో కూడా రివర్స్‌లోనే
- 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మూలధన వ్యయానికి బడ్జెట్ కేటాయింపుల్లో సగటున 93% ఖర్చు
- జగన్ సర్కార్ సగటున కేవలం 44.2% మాత్రమే ఖర్చు
- ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో పయనించాలంటే మూలధన వ్యయమే మూలం
- చంద్రబాబు మూలధన వ్యయానికి భారీగా ఖర్చు చేసి రాష్ట్రానికి సంపద సృష్టించారు
- గత నాలుగు సంవత్సరాలలో దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రిగా ఎదిగిన జగన్ రెడ్డి రాష్ట్రంలో సంపదను సృష్టంచడంలో ఘోరంగా విఫలం
- దేశంలో 4 రాష్ట్రాలు వంద శాతానికి పైగా ఖర్చు



టీడీపీ హయాంలో 2014-19 మధ్య అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూలధన వ్యయానికి భారీ కేటాయింపులతో ఎక్కువశాతం ఖర్చు చేసి రాష్ట్రానికి సంపద సృష్టిస్తే.. 2019-23 మధ్య జగన్ రెడ్డి మూలధన వ్యయానికి భారీగా కోతపెట్టి ఉన్న రాష్ట్ర సంపదను లూటీ చేసి నేడు దేశంలోనే అత్యంతధనిక ముఖ్యమంత్రిగా అవతరించారని టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శిం చారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూల ధన వ్యయానికి సంబంధించి ఈ నెల 22వ తేదీన బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన నివేదికలో వారు అధ్యయనం చేసిన దేశంలోని 25 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు స్థానంలో ఉందన్నారు. ఈ విషయం తెలిసి రాష్ట్ర ప్రజలందరూ సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘనతకి కారకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయానికి బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల్లో కేవలం 23.1 శాతం మాత్రమే ఖర్చు చేసి రాష్ట్రానికి దేశంలోనే అట్టడుగు స్థానంలో నిలిపారు. దేశంలోని 4 రాష్ట్రాలు మూల ధన వ్యయానికి సంబంధించి చేసిన కేటాయింపుల్లో 100 శాతానికి మించి ఖర్చు చేస్తే.. 11 రాష్ట్రాలు 80 శాతం మించి ఖర్చు చేశాయి. అఖరికి ఈశాన్య రాష్ట్రాలైన నాగాల్యాండ్, త్రిపుర కూడా 47.7, 41.3 శాతం అంటే మనకంటే మెరుగ్గా ఖర్చు చేస్తే.. మనం మాత్రం అత్యంత హీనంగా వాటిలో సగం కూడా ఖర్చు చేయకుండా కేవలం 23.1 శాతంతో అట్టడుగున నిలిచామని పట్టాభి అన్నారు. ఏ రాష్ట్ర అభివృద్ధికైనా మూలధన వ్యయం అత్యంత కీలకం. రాష్ట్రాలలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, బ్రిడ్జిలు, ఎయిర్ పోర్టులు,ఆసుపత్రులు,విద్యాలయాలు తదితర మౌలిక సదుపాయాలు మెరుగు పడాలంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మూలధన వ్యయానికి ఎక్కువగా బడ్జెట్‌లో కేటాయించి ఖర్చు చేయాల్సి వుంటుంది. కానీ మన దురదృష్టం.. గత 4 సంవత్సరాల కాలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి జగన్‌రెడ్డి ఆ విధంగా ఖర్చే చేయకపోవడంవల్ల మూల ధన వ్యయం భారీగా పడి పోయి, రాష్ట్రం నేడు దేశంలోనే అట్టడుగు స్థానానికి చేరుకుందని పట్టాభి విమర్శించారు. అదే 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ఏరకంగా జరిగిందో మనకు ప్రత్యక్ష ఉదాహరణలు అనేకం కనబడతాయి. పోలవరం ప్రాజక్టు నిర్మాణం వేగంగా ముందుకు కదలినా, గుంతలు లేని రోడ్లు రాష్ట్రం మొత్తం విస్తరించినా, అమరావతి రాజధాని నిర్మాణం పరుగులు పెట్టినా, ఇంకా అనేక ప్రజోపయోగ నిర్మాణాలు సాకారమైనా అది చంద్రబాబు 2014-19 మధ్య మూల ధన వ్యయానికి బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల్లో అత్యధిక శాతం ఖర్చు చేయడం వల్ల సాధ్యమైంది. చంద్రబాబు బడ్జెట్ కేటాయింపుల్లో మూలధనానికి చేసిన ఖర్చు శాతం గమనిస్తే ఆ విషయం స్పష్టంగా తేటతెల్లమవుతుంది.

### చంద్రబాబు హయాంలో...

సంవత్సరం మూలధన వ్యయం బడ్జెట్ కేటాయింపుల్లో చేసిన ఖర్చు శాతం

| | | |
|---|---|---|
| 2014-15 | - | 92% |
| 2015-16 | - | 144% |
| 2016-17 | - | 98% |
| 2017-18 | - | 61% |
| 2018-19 | - | 70% |

### 5 సంవత్సరాల కాలంలో సగటున 93శాతం మాత్రమే.

పై పట్టిక గమనిస్తే 5 సంవత్సరాల కాలంలో సగటున 93శాతం తెలుగుదేశం హయాంలో మూల ధన వ్యయానికి చేసిన కేటాయింపుల్లో ఖర్చు చేశారు. అదే జగన్ సర్కార్ 2019లో అధికారంలోకి వచ్చాక గత నాలుగు సంవత్సరాలలో మూల ధన వ్యయానికి చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో ఖర్చు శాతం భారీగా పడిపోయింది.

### జగన్ రెడ్డి హయాంలో ...

సంవత్సరం మూలధన వ్యయానికి చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో ఖర్చు శాతం

| | | |
|---|---|---|
| 2019-20 | - | 38 % |
| 2020-21 | - | 63 % |
| 2021-22 | - | 53 % |
| 2022-23 | - | 23% |

### 4 సంవత్సరాల కాలంలో సగటున 44.2 శాతం మాత్రమే.

పై పట్టిక గమనించిస్తే జగన్ రెడ్డి గత 4 సంవత్సరాల కాలంలో మూల ధన వ్యయానికి చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో చేసిన ఖర్చు సగటున 44.2 శాతం మాత్రమే. ఇది చంద్రబాబు చేసిన ఖర్చు శాతంలో సగానికంటే తక్కువ. ఈ గణాంకాల ద్వారా రాష్ట్రంలో అదనంగా సంపద సృష్టించిందెవరు? ఉన్న సంపదను ధ్వంసం చేసి దోచుకున్నదెవరో చాలా స్పష్టంగా అర్థమవుతోంది. ఎన్ని అడ్డంకులు ఉన్నా, రాష్ట్ర విభజనానంతరం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్ర బడ్జెట్ నేటితో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నా కూడా చంద్రబాబు మూల ధన వ్యయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయింపులు చేసి దానిలో అత్యధిక శాతం ఖర్చు చేశారు. ఆవిధంగా రాష్ట్రానికి సంపద సృష్టించి తద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు నడుం కట్టి రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేశారు. కాని మోసకారి మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర సంపదైన ప్రజా వేదిక కూల్చివేతతో తన పరిపాలనను ప్రారంభించారు. 4 సంవత్సరాల కాలం లో ఏమాత్రం సంపదను సృష్టించకుండా విపరీతంగా రాష్ట్ర సంపదను లూటీ చేసి నేడు దేశంలోనే అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా అవతరించారు. రాష్ట్ర ప్రజలపై విపరీతంగా పన్నుల భారాన్ని మోపి, మద్యాన్ని ఏరులై పారించి రాష్ట్ర బడ్జెట్‌ను అమాంతం పెంచినప్పటికీ రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదపడే మూల ధన వ్యయాన్ని మాత్రం పూర్తిగా విస్మరించి రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ రోజు గుంతల మయమైన రోడ్లు దర్శనమిస్తున్నా, పోలవరం అటకెక్కినా అమరావతి నిర్మాణం కుదేలైనా వాటన్నింటికీ కారణం జగన్ రెడ్డి మూల ధన వ్యయానికి దుర్మార్గంగా కోత వేయడమే.

దేశంలో నేడు మరే ఇతర రాష్ట్రంలో కూడా ఇటువంటి పరిస్థితి లేదు. దక్షిణాది రాష్ట్రాలు, మన పొరుగున ఉన్న రాష్ట్రాలు గత 4 సంవత్సరాల కాలంలో మూలధన వ్యయానికి బడ్జెట్ కేటాయింపుల్లో చేసిన ఖర్చు శాతం గమనిస్తే కఠోరమైన వాస్తవాలు బయటపడతాయన్నారు.

### రాష్ట్రం 2019-23మధ్య మూలధన వ్యయానికి బడ్జెట్ కేటాయింపుల్లో సగటున చేసిన ఖర్చు శాతం

| | | |
|---|---|---|
| కర్ణాటక | - | 110 శాతం |
| తమిళనాడు | - | 86.2 శాతం |
| ఒరిస్సా | - | 83.2 శాతం |
| తెలంగాణ | - | 79.6 శాతం |
| ఛత్తీస్ గఢ్ | - | 75.1 శాతం |
| కేరళ | - | 72.5 శాతం |
| ఆంధ్రప్రదేశ్ | - | 44.2 శాతం |

పై పట్టిక గమనిస్తే చాలా స్పష్టంగా 2019-23 మధ్య దక్షిణాది రాష్ట్రాలు, పొరగున ఉన్న రాష్ట్రాలు మూలధన వ్యయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి భారీగా ఖర్చు చేస్తే మన రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం అభివృద్ధికి దోహదపడే మూలధన వ్యయాన్ని పూర్తిగా తగ్గించేసి తీరని నష్టం చేశారు. ప్రతి దానికి కోవిడ్‌పై నెపం వేసే రాష్ట్ర ప్రభుత్వం, అదే సమయంలో మూలధన వ్యయానికి ఇతర రాష్ట్రాల్లో చేసిన ఖర్చు చూసి ఏం జవాబు చెబుతుందని పట్టాభి ప్రశ్నిం చారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా అభివృద్ధి కుంటుపడి, ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే అక్కడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి పెద్దపీట వేసి, మూల ధన వ్యయానికి చేసే ఖర్చును పెంచి తద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచి వారు ఆర్థికంగా తిరిగి నిలదొక్కుకోవడానికి ఆయా ప్రభుత్వాలు నడుం కడతాయి. అదే పంథాలో మన దేశంలో కూడా కేంద్ర ప్రభుత్వంగానీ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలుగానీ కోవిడ్ వల్ల కొంత మందగించిన ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి మూలధన వ్యయానికి, మౌలిక సదుపాయాల రూపకల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చి భారీగా ఖర్చు పెట్టాయి. కేంద్ర ప్రభుత్వం 2022-23

(మిగతా వివరాలు 11వ పేజీలో)

చైతన్యరథం

# ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి

- దీనిపై కేంద్ర హోంమంత్రిశాఖ ఎందుకు స్పందించలేదు
- సాక్షి పత్రికకు ఇచ్చిన ప్రకటనల నుండి దర్యాప్తు జరిపితే ముద్దాయిలందరూ బయటికి వస్తారు
- ఎంపీ కుటుంబానికే రక్షణ లేకపోతే సాధారణ కుటుంబాలకు రక్షణ ఉంటుందా
- జగన్‌రెడ్డి ఏపీని కిడ్నాప్‌లకు అడ్డాగా మార్చారు
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య



విశాఖపట్నం ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ వెనుక పెద్ద కుట్ర ఉంది, ఈ కుట్ర బయటకు రావాలంటే సీబీఐ దర్యాప్తు జరిపించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ విశాఖపట్నం ఎంపీ కుటుంబం కిడ్నాప్ కేసు ఇంకా పూర్తవలేదు, ఇంకా ఉంది. 13వ తారీఖున కిడ్నాప్ అయితే, 15వ తారీఖు వరకు పోలీసులకు తెలియలేదంటే, ఎంపీ ఈ కిడ్నాప్ విషయం పోలీసులకు చెప్పలేదంటే దీని వెనుక పెద్దకుట్ర దాగి ఉన్నట్లే. ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ జరిగితే, ఇంత వరకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఎందుకు స్పందించలేదు? సిట్టింగ్ ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ జరిగితే లోక్‌సభ సెక్రటేరియట్ ఎందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేదని ప్రశ్నించారు. పట్టపగలు ఎంపీ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేస్తే, రాష్ట్ర గవర్నర్ స్పందన రాష్ట్ర ప్రజలకు తెలియకపోవడంలో అర్థం ఏమిటి? తన పార్టీ ఎంపీ కుటుంబ సభ్యులు కిడ్నాప్ అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు స్పందించలేదు? ఎందుకు పరామర్శించలేదు ? కిడ్నాప్ అయిన వారిలో ఒకరైన ఆడిటర్ జీవీ.. రాష్ట్ర ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడన్నది నిజమేనా అని వర్ల ప్రశ్నించారు. కిడ్నాప్ అయిన తర్వాత ఎంపీ సత్యనారాయణ.. నేను ఈ రాష్ట్రంలో ఉండను నా వ్యాపారమంతా తెలంగాణా రాష్ట్రానికి మార్చుకుంటానని చెప్పడం రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించినాయని ప్రభుత్వ ముఖాన చెప్పినట్లు కాదా అన్నారు. తర్వాత ఎంపీని సీఎంఓ అధికారులు బెదిరించి నేను రాష్ట్రంలోనే ఉంటాను తెలంగాణ వెళ్లనని అతని అభీష్టానికి వ్యతిరేకంగా చెప్పించినది నిజం కాదా? తన కుటుంబ సభ్యుల కిడ్నాప్ బాధలో ఉన్న ఎంపీ, ఎవరి బెదిరింపుల వలన ఈ నెల 17న కోటీ యాభై లక్షలు ఖరీదయ్యే 2 పేజీల ప్రతికా ప్రకటనలు సాక్షి పత్రికకు ఇచ్చారు. సాక్షి పత్రికకు ఇచ్చిన ప్రకటన నుంచే సీబీఐ దర్యాప్తు చేస్తే ఈ కేసులోని అసలు నిందితులు, పెద్ద తలలు బయటకు వస్తాయి. విశాఖపట్నంలో భూకబ్జాదారుల మధ్య జరుగుతున్న లావాదేవీలే ఈ కిడ్నాప్‌కు ప్రధానాంశం అని అనుకుంటున్న నేపథ్యంలో, ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయవలసిందే. రాష్ట్ర పోలీసుల దర్యాప్తు ఈ కేసులో సరిగా లేనందున, ముఖ్యమంత్రి వెంటనే ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# జగన్ పాలనలో పాతాళానికి రాష్ట్రం

ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయానికి కేంద్ర బడ్జెట్‌లో చేసిన కేటాయింపు కంటే అధికంగా 100శాతం మించి (101.2%) ఖర్చు పెట్టడం దానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణగా పట్టాభి చెప్పారు. ఈ విధంగా ఆయా రాష్ట్రాలలో నిర్మాణ రంగం ద్వారాగాని, వాటి అనుబంధ రంగాల ద్వారాగానీ లక్షలాద మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి వారు కొంత ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కలిగింది. మన దౌర్భాగ్యం ఏమిటంటే, మన రాష్ట్ర ముఖ్యమంత్రి అటువంటి ప్రయత్నాలేమీ చేయకపోవడం వల్ల మన రాష్ట్రంలోని కార్మికులు లక్షలాది మంది నేటికీ ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు... లేకపోతే ఇక్కడే అకలి చావులకు బలౌతున్నారని పట్టాభి ఆవేదన వ్యక్తం చేశారు.

పై విషయాలన్నీ గమనించిన తరువాత రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి జగన్ రాష్ట్రంలో ఎంత విధ్వంసం సృష్టించారో, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును ఏ విధంగా నాశనం చేశారో చాలా స్పష్టంగా అర్థమవుతోంది. ఒక్క 2022-23 ఆర్థిక సంవత్సరంలోనే కాకుండా గత 4 సంవత్సరాల కాలంలో కూడా మౌలిక సదుపాయాల రూపకల్పనకు మూలధన వ్యయానికి ఎటువంటి ప్రాధాన్యత జగన్ రెడ్డి ఇవ్వలేదని గణాకాలు చాలా స్పష్టంగా చెబుతున్నాయి. ఈ పరిస్థితికి కారకులైన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని పట్టాభి డిమాండ్ చేశారు. దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.

# దళితులపై దమనకాండను అరికట్టాలి

**జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్‌కు టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు వినతి పత్రం**



రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి దళితులపై జరుగుతున్న దమనకాండపై చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ సునీల్ బాబుకు హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు సోమవారం వినతి పత్రం అందించారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి దళితులు అట్టడుగు స్థాయికి చేరుకున్నారు. దళితులపై జరిగిన 257దాడి సంఘటనలు, వివరాల డేటాను డైరెక్టర్‌కు అందించారు. రాష్ట్రంలో దళితులు బతకలేని పరిస్థితికి దిగజారి పోయినట్లు వివరించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రే దళిత ద్రోహిగా మారారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు తీవ్రంగా పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి నియోజకవర్గం పులివెందులలోనే దళి తులకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై డీజీపీతో సమీక్ష నిర్వహించాలని ఆయనను కోరినట్లు రాజు తెలిపారు. ఈ సంర్భంగా జాతీ య ఎస్సీ కమీషన్ డైరెక్టర్.. దళితులు పడుతున్న కష్టాలపై సానుకూలంగా స్పందించారని రాజు తెలిపారు. పులి వెందులలో చనిపోయిన కృష్ణయ్య కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద వచ్చే పరిహారాన్ని కలెక్టర్‌తో మాట్లాడి త్వరిత గతిన అందేలా చూస్తామన్నారు. అంతే కాకుండా దళితులపై జరుగుతన్న దమనకాండపై డీజీపీకి లేఖ రాస్తానని కూడా చెప్పారన్నారు.

## మాజీ మంత్రి అనిల్ నోటి బలుపుతో విర్రవీగుతున్నాడు

**- మాజీమంత్రి జవహర్**



మాజీమంత్రి అనిల్‌కుమార్ నోటి బలుపుతో విర్రవీగుతున్నాడని టీడీపీ నేత, మాజీ మంత్రి జవహర్ మండిపడ్డారు. లోకేష్ తాత, తండ్రుల గురించి మాట్లాడే అర్హత అనిల్‌కు లేదని సోమవారం ఒక ప్రకటనలో జవహర్ స్పష్టంచేశారు. లోకేష్ అభ్యుదయవాద భావజాలం వున్న వ్యక్తి అన్నారు. లోకేష్ ఆలోచన, అవగాహన అనిల్ లాంటి బజారు మనుషులకు అర్థంకాబోదన్నారు.లోకేష్ పాద యాత్రకు ప్రజల్లో వస్తున్న స్పందన చూసి అనిల్ మతిభ్రమించి మాట్లాడుతున్నారు. నెల్లూరుకు అనిల్ చేసింది ఏంటో ప్రజలకు తెలుసు. నీటి పారుదలశాఖ మంత్రిగా అనిల్ రాష్ట్రానికి చేసింది శూన్యం. ఉత్తర కుమారుడిలా మాట్లాడితే ప్రయోజనం లేదు. లోకేష్ ఈరాష్ట్ర భవిష్యత్‌కు దిక్సూచి. అనిల్‌కు వాళ్ల పార్టీలో ఏదైనా బాధ వుంటే అంతర్గతంగా తేల్చుకోవాలి. లోకేష్‌పై అవాకులు చెవాకులు పేలటం ఆపాలని జవహర్ అన్నారు.

**నేడు టీడీపీ జాతీయ కార్యాలయంలో**

## మాలల ఆత్మీయ సమావేశం

మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10గంటలకు మాలల ఆత్మీయ సమావేశం జరుగుతుంది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొంటారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో నాలుగేళ్ల నుంచి మాలలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, వారికి జరుగుతున్న అన్యాయంపై చర్చిస్తారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.

# పేదవాడు ఆనందంగా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం





★ టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీలో వణుకు

★ భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథయాత్రలో టీడీపీ నేతలు

సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం పార్టీ, నాడు ఎన్టీఆర్ ప్రతి పేదవాడికి తిండి, బట్ట, ఇల్లు ఉండాలన్న నినాదానికి శ్రీకారం చుట్టారని టీడీపీ నేతలు గుర్తు చేశారు. ప్రతి పేదవాడూ ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో చంద్రబాబు మరిన్ని సంక్షేమ పథకాలు సృష్టించారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో సోమవారం టీడీపీ నేతలు భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు. సోమవారం టీడీపీ నేతలు చేపట్టిన బస్సు యాత్ర వివరాలు ఈ విధంగా ఉన్నాయి.


### జోన్ 1పరిధిలో

అనకాపల్లి జిల్లాలో ఎం.కోడూరు మీదగా వెళ్లి తారక రామా రిజర్వాయర్ దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. చీడికాడలో మధ్యాహ్నం భోజనం విరామం అనంతరం కలిగొట్ల గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న బ్రిడ్జి దగ్గర సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. రాత్రి ఎనిమిది గంటలకు ఎం.అలమండలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవీజి కుమార్, ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి,బండారు సత్యనారాయణ మూర్తి, బుద్ద నాగజగదీశ్వరావు, పప్పుల చలపతిరావు, గిడ్ల ఈశ్వరి, ప్రగఢ నాగేశ్వరావు, పైలా ప్రసాద్, బత్తుల తాతయ్యబాబు, గవిరెడ్డి రామానాయుడు, పీలా గోవింద సత్యనారాయణ, బండారు అప్పలనాయుడు,కోట్ని బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

### జోన్-2 పరిధిలో

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో నిర్వహించారు. గోపాలపురం టిడిపి ఇంఛార్జి, టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు ద్వారకాతిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్సుయాత్ర ప్రారంభించారు. ద్వారకా తిరుమల నుండి జి.కొత్తపల్లి, దూబచర్ల మీదుగా దేవరపల్లి వరకూ బస్సుయాత్ర నిర్వహించారు. అనంతరం కరుటూరి ఫంక్షన్ హాలులో నిర్వహించిన సభలో యనమల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ టిడిపి హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను వైసీపీ పాలనలో రద్దు చేశారని విమర్శించారు. జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డాడని, అప్పులు తెచ్చి పేదవాడి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నాడని ఆరోపించారు. ఇప్పుడు టిడిపి మినీ మేనిఫెస్టో రాగానే ఎలా సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారని, సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేయగల సత్తా టిడిపికి ఉందన్నారు. జగన్ దోచుకున్న అక్రమ ఆస్తులను వెనక్కు తెచ్చి, ప్రభుత్వ నిధుల దుబారాను అరికట్టి, సంపద సృష్టించి సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తామని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే మహిళలు, యువత, రైతులు, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఈ మినీ మేనిఫెస్టోలో హామీలిచ్చామని చెప్పారు. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని సృష్టించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని యనమల ప్రకటించారు. గోపాలపురం నియోజకవర్గ టిడిపిలో ప్రస్తుతం నెలకొన్న పరిమాణాలపై కూడా యనమల స్పందించారు. మంచి సామాజిక పరిజ్ఞానం ఉన్న మద్దిపాటి వెంకట్రాజు 2019లోనే టికెట్ ఆశించారని, అప్పుడు వీలుపడకపోయినా భవిష్యత్ ఎన్నికలలో పోటీకి ఆయనకు ఇంఛార్జి బాధ్యతలను అధిష్టానం అప్పగించిందన్నారు. పార్టీకి ఎంతో కష్టపడి పని చేసి చంద్రబాబు, లోకేష్ ల మనసు గెలుచుకున్న వెంకట్రాజుకు మంచి భవిష్యత్ ఉందన్నారు. వెంకట్రాజును మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్మోహన రెడ్డి పాలనను తరిమికొట్టాలని ప్రజలంతా కంకణం కట్టుకున్న ఈ తరుణంలో మన పార్టీ అభ్యర్థి గురించి మనం విభేధాలు చూపడం సరికాదన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతులకు హార్స్ పవర్ విద్యుత్ రూ.50కే ఇచ్చి అన్న ఎన్టీఆర్ వ్యవసాయానికి చేయూత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుల ప్రగతిని కుంటుపరిచిందని ఆయన విమర్శించారు. టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లు మార్చి, మరికొన్ని పథకాలను రద్దు చేసి సంక్షేమానికి నవరంధ్రాలు పెట్టారని ఆయన మండిపడ్డారు. టిడిపి పాలనలో సంక్షేమ పథకాలకు ఖర్చు చేసిన నిధుల గురించి ఆయన సుధీర్ఘంగా వివరించారు. రాష్ట్రం విడిపోయి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలో పడినా ఒక పక్క అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గోపాలపురం నియోజకవర్గ టిడిపిలో విబేధాలను వీడి సమిష్టిగా పని చేయాలని కోరారు. ఇక్కడ అభ్యర్థిని మార్చబోమని, అయితే ఎవరైతే విబేధిస్తున్నారో వారి సమస్యలు కూడా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిద్దామని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో కక్షలు, కార్పణ్యాలు, వేధింపులతో ఏపీని రాక్షస రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీని ఇంటింటికీ తీసుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఇప్పటికి ఎనిమిదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ఇప్పుడు ఆ విద్యుత్ చార్జీలను సాకుగా చూపి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో కోత పెడుతున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీది ఫేక్ సంక్షేమం, ఈ సిఎం ఫేక్ సిఎం అని మండిపడ్డారు. ఈ దుస్థితి నుండి రాష్ట్రం బయటపడాలంటే

13లో





# పేదవాడు ఆనందంగా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

(12వ పేజీ తరువాయి)
సైకో పోవాలి... సైకిల్ రావాలి.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుకు ధాన్యం అమ్ముకుంటే డబ్బులు రావడం ఇప్పటి వరకూ చూశామని, ఈ సైకో పాలనలో మన ధాన్యం మనం అమ్ముకోవాలన్నా మనం డబ్బులు కట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టాల్లో ఉంటే ఆదుకోవాల్సింది పోయి ఆ రైతులనే దోచుకుంటున్న సైకో పాలన వైసీపీదని ఆయన మండిపడ్డారు. శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రపురం టీడీపి ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే బిసిలకు నిజమైన స్వాతంత్ర్యం టీడీపి ఆవిర్భావంతోనే సిద్ధించిందని తెలిపారు. టీడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్ళి టిడిపి విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. గోపాలపురం నియోజకవర్గంలో చిన్న చిన్న విభేధాలున్నప్పటికీ అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించి అందరూ టీడిపి విజయం కోసం పని చేయాలని కోరారు. టిడిపి హయాంలో పలు అభివృద్ధి పనులు చేసిన వారి బిల్లులు నిలిచిపోయాయని, తిరిగి మనం అధికారంలోకి వచ్చాక వాటిని చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.



జగన్ పాలనలో అక్రమాలను ఆయన వివరించారు. కేవలం పోలీసులను అడ్డం పెట్టుకుని వైసీపీ వాళ్ళు ముందుకు వెళుతున్నారని మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో సంక్షేమం సంక్షోభంలో పడిందని విమర్శించారు. దేశంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే టిడిపి అన్నారు. మంత్రి తానేటి వనిత నల్లజర్ల నియోజకవర్గంలో ఒక పాఠశాల విషయంలో 3.5 కోట్ల విలువైన స్థలం కబ్జా చేశారని ఆరోపించారు. కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాలలో మంత్రి వనిత అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ అక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్ళి ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర టీడిపి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నియంత అరాచక పాలన సాగుతోందని అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చెప్పారు. ఇటువంటి తరుణంలో మన భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. మరో పక్క యువగళం పాదయాత్రతో యువనేత లోకేష్ జనంలోకి వస్తున్నారని ఆయన చెప్పారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఎత్తివేస్తారని వైసీపీ వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు చంద్రన్న ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో వైసీపీ వాళ్ళ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. మినీ మేనిఫెస్టో సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టో ట్రైలర్ మాత్రమేనని, అసలైన సినిమా ముందుందని చెప్పారు. నాలుగేళ్లుగా వైసీపీ వాళ్ళు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎత్తిన జెండా దించకుండా కష్టపడుతున్న టిడిపి కార్యకర్తలందరికీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అండగా ఉంటారని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోళ్లపై వైసీపీ ప్రభుత్వ అన్యాయాలను చంద్రబాబు ప్రశ్నించడం వల్లే రైతులకు న్యాయం జరిగిందన్నారు. రైతులను ఎర్రిపప్పలని సంభోధించిన మంత్రి కారుమూరి నాగేశ్వర రావుకు, వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ శిష్టా లోహిత్ మాట్లాడుతూ వైసీపీ పరిపాలనా వైఫల్యం కారణంగా రాష్ట్రంలో నిరుద్యోగం ప్రబలిపోతోందని విమర్శించారు. జగన్ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నవరంధ్రాలు పొడిచిందని విమర్శించారు. జగన్ మాదిరి అప్పులు తెచ్చి దోచుకోవడం కాదని, సంపద సృష్టించి చంద్రబాబు సంక్షేమం పంచుతారని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళి మాట్లాడుతూ వైసీపీ నాలుగేళ్ల పాలనలో వ్యవస్థలను నాశనం చేశారని విమర్శించారు. ఈ సభలో ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు రాజా సూరిబాబు రాజు, పోలవరం టిడిపి ఇంఛార్జి బొరగం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి సి.హెచ్. మీరాసాహెబ్, ముమ్మడి సత్యనారాయణ, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, రాష్ట్ర టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు కరణం పెద్దిరాజు, పశ్చిమ గోదావరి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వీరవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

14లో












# పేదవాడు ఆనందంగా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం



(13వ పేజి తరువాయి)

**జోన్ -3లో**

పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గంలో ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన బస్సు యాత్ర రాత్రి 9 గంటల వరకు సాగింది. ముందుగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన జే.ఎన్.టి.యు.ఎన్ కాలేజీ, టిడ్కో గృహాలు, కోల్డ్ స్టోరేజ్, కోటప్పకొండ అభివృద్ధి కార్యక్రమాలను నేతలు సందర్శించారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి కోడెల స్టేడియం, అన్నా క్యాంటీన్ లను సందర్శించి, అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ములకాలూరు గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి రచ్చ బండ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన స్టేజ్ ని పోలీసులు తొలగించడంతో ప్రచార రథంపైనే రోడ్డుపైనే ప్రసంగించారు. కార్యక్రమంలో జీవి అంజనేయులు, అలపాటి రాజేంద్రప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు , కొమ్మాలపాటి శ్రీధర్, తెనాలి శ్రావణ కుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, మొహమ్మద్ నజీర్, గుంటుపల్లి నాగేశ్వరరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, దారు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 4లో..**

కందుకూరు నియోజకవర్గంలో భవిష్యత్ కు గ్యారంటీ యాత్ర నిర్వహించారు. ఉదయం 11:30 గంటలకు జ్యోతిరావు పూలే, టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాలకి పూలమాలవేసి నివాళు లర్పించారు. జీ ప్లస్ త్రీ ఇళ్ళ వద్ద సెల్ఫీ చాలెంజ్ విసిరారు. అనంతరం లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమ కాలు వద్ద సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుడ్లూరు చేరుకున్న బస్సు యాత్రకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. గుడ్లూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కోవూరు నియోజవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నెల్లూరు జడ్పీ మాజీ చైర్మన్ చంచలబాబు యాదవ్, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాదు, నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, మండల లక్ష్మీ నరసింహం, తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య, ఒంగోలు పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు నందికనుమ బ్రహ్మయ్య, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మద్దసాని కృష్ణ, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**జోన్ 5 లో**

రాప్తాడు నియోజకవర్గంలో చైతన్యరథ యాత్ర నిర్వహించారు. టీడీపీ హయాంలో నిర్మించిన ఎమ్మార్వో ఆఫీస్ బిల్డింగ్ వద్ద సెల్ఫీ దిగారు. అనంతరం గొందిరెడ్డిపల్లి కొండలు తవ్వి మట్టి తోలుతున్న ఎమ్మెల్యే అనుచరుల ఆగడాలను నిరూపిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత, టీడీపీనేతలు సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం బండమీదిపల్లి, తగరకుంట గ్రామాల్లో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్, ,బీ కే పార్థసారథి, అంబికా లక్ష్మి నారాయణ,గుండుమల్ల తిప్పేస్వామి, మంజునాథ్, బీ.టీ. నాయుడు, పల్లె రఘునాథరెడ్డి, సామకోటి ఆదినారాయణ, విశాలాక్షి, రమణ, స్వరూప, వడ్డే వెంకట్, నిమ్మల క్రిష్టప్ప, అంజినప్ప, రంగయ్య, శ్రీనివాస మూర్తి,ఆలం నరసా నాయుడు, కందికుంట వెంకట ప్రసాద్, శ్రీధర్ చౌదరి పాల్గొన్నారు.







చైతన్యరథం

# జగన్ మెప్పు కోసమే నారా లోకేష్‌పై అనిల్ విమర్శలు..



**- సినిమాల్లో సంపూర్ణేష్ బాబు లాగా రాజకీయాల్లో అనిల్ కామెడీ చేస్తున్నాడు..**

**- రాజకీయాల్లో నువ్వు పెద్ద తోపు లాగా బిల్డప్ ఇస్తున్నావు.. నీ బతుకు ఎంటో నగర ప్రజలు అందరకీ తెలుసు..**

**- మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు సంపాదించావు.. నీ లాగా మా లోకేష్ బాబు అవినీతి చెయ్యలేదు..**

**- అనిల్ చీటీని జగన్ ఎప్పుడో చింపేసాడు.. అతని దగ్గర మెప్పు పొందేందుకు లోకేష్‌పై విమర్శలు..**

**- నీకు దమ్ము ధైర్యం ఉంటే.. నువ్వు చేసిన అవినీతి మీద చర్చకు రా.. నువ్వు చేతగాని దద్దమ్మవి కాబట్టే.. నెల్లూరులో ఒక్క అభివృద్ధి కూడా చెయ్యలేదు..**

**- టిడిపి సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

నెల్లూరు (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో టికెట్ రాదని గ్రహించిన అనీల్.. జగన్ మెప్పు కోసమే లోకేష్ మీద విమర్శలు చేస్తున్నాడని టిడిపి సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిల్ నిజంగా దమ్ముంటే అయితే.. వైసీపీలో ఉండే రాజమాత ఎవరో బయట పెట్టాలని ఛాలెంజ్ చేశారు. వైసీపీలో అనిల్ నీ పట్టించుకునే దిక్కు లేదని, అందుకే పిచ్చి కుక్కలా లోకేష్ మీద విమర్శలు చేస్తున్నారనీ మండిపడ్డారు. టిడిపి పార్టీ ఆఫీస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు సిటీలో టిడిపి తరపున ఎవరు పోటీ చేసినా.. అనిల్‌కి డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు. అవినీతి మీద ప్రమాణం చెయ్యమంటే పారిపోయిన బతుకు అనిల్ కుమార్ ది అంటూ ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. తనను కారుతో తొక్కించిన అనిల్‌ను.. రోడ్డు రోలర్‌తో తొకించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కోటంరెడ్డి హెచ్చరించారు. పెద్ద నాన చనిపోతే రాజకీయాల్లో వచ్చిన నువ్వు.. ఇప్పుడు ఆయన పేరు చెప్పడానికి కూడా ఆలోచిస్తున్నావంటే.. నీ అంత దిక్కుమాలిన వ్యక్తులు ఇంకెవ్వరూ ఉండరని మండిపడ్డారు. లోకేష్ బాబు మీద అవక్కులు.. చవాకులు పిలిస్తే నాలుక కొస్తామని ఆయన హెచ్చరించారు. అక్రమ సంపాదనతో చెన్నైలో సొంత ఇల్లు.. బెంగుళూరులో షాపింగ్ మాల్స్ ఉన్నాయి కాబట్టే.. ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెబుతున్నాడని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే.. అనిల్‌కి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని కోటంరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మమిడల మదు, మాజీ కార్పొరేటర్ కపిర్ శ్రీనివాసులు, పిట్టి.సత్య, కువ్వరపు బాలాజీ, జకీర్,మిదురి ప్రశాంత్, జహీర్, పుట్ట అబ్బు, మొయుదిన్,కొకు మహేంద్ర రెడ్డి, కొండ ప్రవీణ్ పాల్గొన్నారు.

## తెలుగు యువత మండల కార్యదర్శి ఐనంపూడి శ్రీనివాసరావు మృతి



**- శ్రీనివాసరావు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంతాపం**

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం రామచంద్రపాలెం గ్రామానికి చెందిన పెదకాకాని మండల తెలుగుయువత కార్యదర్శి ఐనంపూడి శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు గుండెపోటు తో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొన్న మన ప్రియతమ నేత ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ వారి కుటుంబ సభ్యులులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఒక్క మంచి కార్యకర్త పార్టీ కోల్పోయింది అని వారి కుటుంబ సభ్యులులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందన్నారు.

## ఎన్నికల ముందు హామీలు ఎన్ని పూర్తి చేశారో సమాధానం చెప్పాలి

**- మాజ మంత్రి అనిల్‌కి టీడీపీ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి సవాల్**



'టైం, ప్లేస్ డిసైడ్ చెయ్ లోకేశ్.. అభివృద్ధిపై చర్చిద్దాం' అని సవాల్ చేసిన మాజీ మంత్రి, అనిల్ కుమార్ యాదవ్‌కు ఎన్నికల ముందు మీ జగన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో ఎన్ని పూర్తిచేశారో సమాధానం చెప్పాలని టీడీపీ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి సవాల్ డిమాండ్ చేశారు. నారా లోకేష్‌ని, మీరుగాని, మీ పార్టీలో ఏ ఒక్కరికి విమర్శించే, సవాల్ చేసే అర్హత లేదని మరొక్కసారి గుర్తుచేస్తున్నాని, అభివృద్ధి గురించి మీరు మాట్లాడితే దెయ్యాలు వేదాలు పలికినట్టు ఉంటుంద న్నారు. కోట్లు ఖర్చు పెట్టి ఇటీవల వైజాగ్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన తరువాత ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చెయ్యాలని సాయి కల్యాణి డిమాండ్ చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక, మీరు చేసిన దౌర్జన్యాలకు బలై ఎన్ని కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయో చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని సాయి కల్యాణి సవాల్ విసిరారు.

# టీడీపీ హయాంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి

**- విద్యార్థులకు యూనిఫాం అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్ -**



కృష్ణలంక (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణలంకలో ప్రభుత్వ జూనియర్ కళశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్ కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాల ఆవరణలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు దాత దమ్మాలపాటి రంగారావు, ఈశ్వరి దంపతులు అందించిన యూనిఫామ్ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ కృష్ణలంక పరిధిలోని జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులు నేషనల్ హైవే, బందరు రోడ్డు దాటుకుని వెళ్ళాల్సి వస్తోందని, రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దురదృష్టవ శాత్తు ఆ ప్రమాదాల్లో యువత మరణించిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ విషయాలను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి వివరించి నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. వెంటనే అప్పటి మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసి అనుమతులు పనులు వేగంగా మంజూరు చేయించారన్నారు. కళాశాలను ఎక్కడ నిర్మాణం చేయాలా అని స్థల అన్వేషణలో ఉండగా ఈ మున్సిపల్ పాఠశాల అవరణలో ఏర్పాటు చేస్తే అందరికి ఉపయోగంగా ఉంటుందని ఇక్కడ నిర్మాణం చేశామన్నారు. ఇక్కడ పరిసర ప్రాంతాలల్లోని వారు కూడా వెంటనే స్పందించి వారికి తోచిన సహాయాన్ని అందించారన్నారు. కళాశాల ప్రారంభించిన తర్వాత కూడా విద్యార్థులకు అవసరమైన అన్ని సహాయ కార్యక్రమాలు అందిస్తూ విద్యపై వారికున్న మక్కువను స్థానికులు చాటుకున్నారన్నారు. స్వచ్ఛంద సంస్థల సహాయం కూడా మరువలేనివన్నారు. ఈ కళాశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ.3 కోట్లు వెచ్చించి ప్రత్యేకంగా ఆడిటోరియం నిర్మాణం చేశామని, ఇప్పుడు ఆ అడిటోరియంను ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి ప్రవేటు పరం చేయాలని చూస్తున్నాడని చెప్పారు. కళాశాలకు సౌకర్యాలు కల్పించడమే కాకుండా కళాశాలకు ప్రతిభ ఉన్న అధ్యాపకులను రప్పించామన్నారు. ఏ ప్రభుత్వ కళాశాలకు లేని సౌకర్యాలు కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కల్పించామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గొరిపర్తి నామేశ్వరరావు, ఎం. లక్ష్మయ్య, రాజా, రాజ్కుమార్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ రూపకుమారి, బి.సత్యనారాయణ, కేశనం భావన్నారాయణ, కోలపల్లి కోటిబాబు, కొర్రా అప్పన్న, మోటేపల్లి చిన్నా, రాజమహంతి రమాదేవి, గుండు శ్రీనివాస్, పొనుమోలు లక్ష్మీ, రావి శేషు, వన్నెంరెడ్డి రాధాకృష్ణలతో పాటు వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి -



**పలమనేరు (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పార్టీ నేతలందరూ కలసి కట్టుగా కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో సోమవారం టీడీపీ కార్యాలయంలో పార్టీ అబ్జర్వర్ దశరథాచారి అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై చర్చా వేదిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ నేతలు చేస్తున్న అక్రమాలను అడ్డుకొని వారు చేస్తున్న అవినీతిని ఎక్కడికక్కడ ఎండగట్టాలన్నారు. రాజకీయ నాయకులు పోరాటం చేస్తేనే నాయకత్వం వస్తుందనే అంశాన్ని గుర్తించుకోవాలన్నారు. ప్రతిపక్షంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని ఒకరిద్దరు కష్టపడితే సరిపోదని సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ నేతలు చేసే ప్రతి తప్పును ప్రజలకు వివరించాలన్నారు. ప్రజా సమస్యల పై నాయకులు అవగాహన కలిగి ఉండాలని తక్షణ పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టో ను ప్రజలకు వివరించి విస్తృతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మేనిఫెస్టోలోని అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వీ.కోట పెద్దపంజాణి,గంగవరం, పలమనేరు టౌన్ మరియుమండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ఆనంద్, సోమశేఖర్ గౌడ్, ఆర్.బి.సి కుట్టి, నాగరాజు రెడ్డిలతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం

- టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య -



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** వందల సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దళితుల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం సరికాదని, ప్రత్యామ్నాయంగా మరోచోట భూములు చూపించే వరకు ఈ భూముల్ని వెంటనే తీసుకోవద్దని ప్రభుత్వాన్ని టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కోరారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో పర్యటించిన ఆయన స్థానిక దళితులు చేపట్టిన నిరసనకు సంఘీభావం తెలిపారు. వందల ఏళ్ల నాటి నుంచి తాము సాగు చేసుకుంటున్న భూముల్ని కాళీ చేయమని ప్రభుత్వం నోటీసులు ఇచ్చారన్నారు. దీనిపై స్పందించిన శ్రీరాం రాజగోపాల్ ప్రభుత్వానికి అవసరమైన భూమి సేకరించే సమయంలో ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలనే విషయాన్ని మర్చిపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతి రేకిస్తూ బాధితులు బాధితులు ఏ నిరసన కార్యక్రమం చేపట్టినా వారికి టీడీపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంజం రామారావు, షేక్ మజీద్, వంగూరి కోటేశ్వరరావు, షేక్ ఖాసిం అలీ, గడ్డిపర్తి రాంబాబు, మేడి సుందర రావు, కారుపాటి వెంకయ్య, వేమవరపు రాజు, కొండేటి కొండ, మాసారపు వెంకటేశ్, గడ్డిపర్తి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిలో గణనీయమైన మార్పు వచ్చిందే!

పొగరు, అహంకారం తగ్గించుకుని
మానవత్వంతో ఆలోచిస్తున్నారు
మరి మీరెప్పుడు మారుతారు? ముఖ్యమంత్రి గారూ
అంటూ ట్వీట్ చేసిన వర్ల రామయ్య




ఏమైందో ఏమో గానీ ఈ మధ్య వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రవర్తన, మాట తీరులో గణనీయమైన మార్పులు వచ్చాయని, అతని మాటల్లో పొగరు, అశ్లీలత, అహంకారం, దూకుడు, వ్యంగ్యం కాస్త తగ్గినట్లు అనిపిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ట్వీట్ చేశారు. మార్పు మంచికి సంకేతమన్న రామయ్య ఇలాంటి మార్పు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిలో ఎప్పుడు చూస్తామోనని ట్వీట్టర్‌లో వ్యాఖ్యానించారు. "ముఖ్యమంత్రి గారూ! ఏ2 విజయసాయి రెడ్డి గారిలో గణనీయమైన మార్పు వచ్చింది. ఆయన మాటల్లో పొగరు తగ్గింది, అశ్లీలత తగ్గింది, అహంకారం తగ్గింది, దూకుడు తగ్గింది, దుష్టత్వం తగ్గింది, వ్యంగ్యం తగ్గింది. మానవత్వంతో ఆలోచిస్తున్నట్లున్నారు. మరి, మీరెప్పుడు మారుతారు? మానవీయ కోణంలో ఆలోచిస్తారు?" అని వర్ల రామయ్య ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్‌గా మారింది.



తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర పౌర విమానయానశాఖ మాజీ మంత్రి అశోక్ గజపతిరాజుకి విజయనగరంలో మర్యాద పూర్వకంగా కలిసి శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తాగునీటి గుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

◆స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు ◆ చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి



**నగరి (చైతన్యరథం):** పుత్తూరు మున్సిపాలిటీ, రెండో వార్డు, కే. ఎమ్. అగ్రహారం గ్రామస్తులు సుమారు 150 మంది తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరుగు స్పందన కార్యక్రమంలో అగ్రహారం తక్కరిసుగుంట కాపాడమని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి సోమవారం గ్రామస్తులతో కలిసి స్పందనలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌తో షణ్ముగరెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా మా పూర్వీకుల నుండి మా గ్రామ ప్రజా నీకానికి తాగునీరు అందిస్తున్న గుంట తక్కరను తాగు నీటి గుంటని ఇది సుమారు ఈశ్వరపురం లెక్క దాఖలలో సర్వే నంబర్ 230/1లో పూరా విస్తీర్ణం 2.24 సెంట్లు ఉన్న గుంట జాతీయ రహదారికి 49 సెంట్లు పొగ మిగిలిన 1-73 సెంట్లు భూమి నేటికీ భౌతికంగా కూడా గుంట రూపంలోనే ఉన్నది.రంగ భాష్యం నాయుడు పిత్రార్జితమని నకిలీ పత్రాలు సృష్టించి కోర్టులో పిటిషన్ వేయడంతో అప్పుడున్నటువంటి తాసిల్దార్‌ని భయపెట్టి, ప్రలోభ పెట్టి కోర్టుకు హాజరు కాకుండా చేయడంతో, సమగ్రమైనటు వంటి నివేదిక అందజేయకపోవడంతో ఎక్స్ పార్టీ అవడం తో రంగు భాష్యం నాయుడుకి పాస్ పుస్తకం ఇవ్వమని తీర్పు చెప్పింది. ఎటువంటి అనుమానం రానీకుండా సదురు తాసిల్దారు ఉన్నప్పుడు పాస్ పుస్తకం దరఖాస్తు చేసుకోకుండా తర్వాత వచ్చిన తాసిల్దార్‌కి పాస్ పుస్తకం కొరకు దరఖాస్తు చేసుకోవడం సదురు తాసిల్దార్ తిరస్కరించడంతో సదురు తాసిల్దార్ మీద రంగ భాష్యం నాయుడు కోర్టు ధిక్కరణ కేసు వేయడం జరిగిందని, విధి లేని పరిస్థితిలో తాసిల్దార్ అతనికి పాస్ పుస్తకం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం రంగు భాష్యం నాయుడు మరణించడంతో అతని వారసుడిగా అజయ్ ఆ గుంటను ఎస్‌బిఆర్‌పురం గ్రామానికి చెందిన వ్యక్తికి విక్రయించాలని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్ళినప్పుడు సదురు సబ్ రిజిస్టర్ ఆ గుంటను పర్యవేక్షించి ఇది నీటి గుంటగా ఉన్నందున నేను రిజిస్టర్ చేయలేను అని చెప్పినప్పుడు సబ్ రిజిస్టర్ మీద హైకోర్టులో అజయ్



పిటీషన్ వేయడం జరిగిందని, ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తుండగా ఎస్‌బిఆర్ పురం గ్రామానికి చెందిన పెద్ద రైతు రాత్రికి రాత్రికి ఆ గుంట పోరంబోకుని ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేయడం ఆ పెన్సింగ్ గ్రామస్తులు కలిసి తీసివేయడం జరిగిందని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి జాయింట్ కలెక్టర్‌కి తెలియజేశారు. సదరు జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లోనే తాను పర్యవేక్షించి నీటి గుంటును కాపాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇందులో చాలామంది రాజకీయ నాయకులకి, అధికారులకి ముడుపులు ముట్టాయని తెలియజేసారు తొందర్లోనే వారి పేర్లు కూడా బయట పెడతామని కలెక్టర్‌కి తెలియజేశారు.

చైతన్యరథం

# ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలయ్యింది

- మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ -



వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర అసహనంతో ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలయ్యిందని మాజీ మంత్రి టీడీపీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తూ మౌళిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తున్నారని కోండ్రు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి మళ్లీ వచ్చినప్పుడే రాష్ట్ర ప్రజలకు మంచిరోజులు వస్తాయన్నారు. అక్రమణలు, దాడులు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు చేపట్టడమే పాలనగా కొనసాగిస్తూ సీఎం జగన్ రెడ్డి నియంత పాలనకు తెరతీశారని అన్నారు. వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు దగాపడ్డారన్నారని దుయ్యబట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచి జె టాక్సులతో ప్రజల నడ్డి విరిచారన్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రగతి కోసం ప్రజలకు భరోసా ఇస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ మానిఫెస్టోతో ప్రజలు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టి రాష్ట్ర సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజలను నట్టేట ముంచారన్నారు. వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా పోలీసులను సీఐడీను అడ్డం పెట్టుకొని అక్రమకేసులు దాడులకు చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, చంద్రబాబుతోనే మళ్లీ స్వర్ణయుగం అని కోండ్రు మురళీమోహన్ అన్నారు.

# చేతి వృత్తులను ప్రోత్సహించిన ఘనత టీడీపీదే

- తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు బోండా ఉమమహేశ్వరరావు -



**సింగ్ నగర్ (చైతన్యరథం):** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సింగ్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరావు మాట్లాడుతు చేతి వృత్తుల వారిని ప్రోత్సహించిన ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమని, నేడు చేతి పనులు చేసుకునే వారు చిన్న చితక వ్యాపారాలు చేసుకునేవారు ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసుకోవడానికి పనులు లేక వ్యాపారాలు లేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. పార్టీ కార్యలయంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో స్వయం ఉపాధి నిమిత్తం, బొండా ఉమామహేశ్వరావు చేతులమీదుగా కట్ల వేణుగోపాల్‌గౌడ్‌కు రూ.5,000 ఆర్థిక సహాయం చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలి అని కోరుకుంటున్నారని తప్పకుండా మరల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందవలసిన పథకాలన్నీ అందజేసి ఆర్థికంగా వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, లుక్క సాయిరాం గౌడ్, పలగాని రాజశేఖర్ గౌడ్, పలగాని శివ గౌడ్,లబ్బా వైకుంఠం, బెజవాడ తిరుపతి గౌడ్, చింతా గోవిందరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ సర్కారుపై పోరు ఆగదు

- పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి
- ఏడీఈకి వినతి పత్రం అందజేసిన టీడీపీ, వామపక్షాలు, ప్రజా సంఘాల నేతలు



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకునేంత వరకు జగన్ సర్కారుపై పోరు ఆగదని టీడీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, తెలుగుదేశం పార్టీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.. అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు స్థానిక విద్యుత్ కార్యాలయము నందు ఆందోళన చేపట్టి పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని కోరుతూ... విద్యుత్ శాఖ ఏడిఈకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర అంజనేయులు, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సామాజికవర్గం ఆత్మీయ సమావేశానికి తరలిన టీడీపీ నేతలు



మంగళగిరి తేదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు నిర్వహించే తెలుగుదేశం పార్టీ "మాలల" సామాజికవర్గం ఆత్మీయ సమావేశంకు రాజాం నియోజకవర్గం ఎస్సీ నాయకులు కార్యకర్తలు బయలుదేరారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి టీడీపీ పార్టీ నాయకులు బస్సులకు టౌన్ అధ్యక్షులు నంది సూర్యప్రకాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టంకాల.కన్నం నాయుడు, జి.నారాయణ రావు.ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరు తేలితే ఖేల్ ఖతం

- అందుకే బూతులోడు సినిమా తీస్తున్నాడు...
  ఆ సినిమా వచ్చే లోపు ఈ సినిమా !
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బాబాయ్ హత్య కేసులో ఏ8 అవినాష్ రెడ్డి జైలుకెళితే ఏ9, ఏ10 ఇద్దరూ తేలిపోతారని దీంతో ఖేల్ ఖతమౌతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప, కూనపరాజుపర్వ గ్రామాల్లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై దేవినేని సంచలన ఆరోపణలు చేశారు. అందుకే ఈ తంతు తేలేలోపు బూతులోడితో సినిమా తీయిస్తున్నాడని ఎద్దేవా చేసారు. కుదప, కూనపరాజుపర్వ గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి రావడానికి మోసపు మాటలు చెప్పిందన్నారు. నవరత్నాలంటూ ప్రజలను ఏమార్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. అనంతరం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిం దన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను గమనించాలన్నారు. ప్రధానంగా మహిళ లకు పెద్దపీట వేస్తూ ఆర్‌టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 సిలెండర్లు అందజేత, నెల నెలా



కుటుంబంలోని 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడ బిడ్డకు రూ.1500లు బ్యాంకుల్లో జమ, రూ. 15,000లు ఆర్థిక సహాయం, రైతులకు ఆర్థిక తోడ్పాటు, నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు ప్రోత్సాహం వంటి బృహత్తర పథకాలు ప్రకటించడంతోనే ప్రజల్లో భరోసా కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ, మండల పార్టీ నేతలు దేవినేని ఉమా వెంట పాల్గొన్నారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో 'దిశ' ఎక్కడుంది?

**అత్యాచారం చేసి స్వేచ్ఛగా తిరుగుతుంటే.. బాధితులు కుంగిపోతున్నారు**
**ప్రభుత్వ నిర్లక్ష్యం, అడ్డగోలు మద్యం, గంజాయి అమ్మకాలతో**
**పేట్రేగిపోతున్న అరాచకశక్తులు**
**కర్నూలు కలెక్టర్, ఎస్పీకి టీడీపీ బీసీ నాయకుల ఫిర్యాదు**





రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి, విచ్చలవిడిగా జరుగుతున్న డ్రగ్స్, గంజాయి వినియోగంతో మహిళలపై అత్యాచారాలు ఇష్టానుసారంగా చోటు చేసుకుంటున్నాయి. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం గంజిహళ్లి గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా, ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం అని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నేతలు పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నాయకులు పలువురు నాయకులు కర్నూలు జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య, ఎస్పీక కృష్ణకాంత్‌ను కలిసి వినతిపత్రం అందించారు. బాధితురాలికి న్యాయం చేయాలని, అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి, సహకరించిన ముగ్గురికి తక్షణమే శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. బాధిత బాలికకు ప్రభుత్వం ఆర్థిక సాయంతో పాటు చదువుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి కారణంగానే హత్యలు, అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. బీసీలు రాష్ట్రంలో బ్రతికే పరిస్థితి లేకుండా చేశారు. నిన్నటికి నిన్న గుంటూరు జిల్లాలో బాలుడిపై కొందరు గంజాయి బ్యాచ్ పెట్రోల్ పోసి తగులబెట్టేసే పరిస్థితులకు కారణం జగన్ రెడ్డి కాదా? బాధితులు బాధపడుతుంటే.. పోలీసులు చూస్తూ ఊరుకోవడం దేనికి నిదర్శనం? జగన్ రెడ్డి బాబాయి హత్య కేసులో పోలీసుల్ని, సీఐడీ, సీబీఐ అధికారుల్ని ముప్పుతిప్పలు పెడుతుండడం చూసే అధికార పార్టీ నాయకులు బరితెగించి వ్యవహరిస్తున్నారు. బాబాయినే లేపేసిన వ్యక్తి మనల్ని మాత్రం కాపాడడా అనే ధైర్యంతోనే ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకూ బీసీ విభాగం అండగా ఉంటుందని అన్నారు. జరిగిన సంఘటనను జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి భాదిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర మైనర్ బాలిక తల్లిదండ్రులు అర్జున్ లక్ష్మీ లతో ఫోన్లో పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అన్నారు.

**బాధితురాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**

అనంతరం బాధిత కుటుంబానికి బీసీ విభాగం ఆధ్వర్యంలో బాలిక తల్లిదండ్రులు లక్ష్మి అర్జున్ లకు రూ.లక్ష అర్థిక సహాయన్ని కర్నూల్ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు బీసీ ఫెడరేషన్ నాయకులు వీరంకి వెంకట గురుమూర్తి వై నాగేశ్వరరావు యాదవ్ ఎల్ఐసి నరసింహులు సత్రం రామకృష్ణుడు బెస్త మల్లికార్జున అందించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర బిసి విభాగం నాయకులు సంజీవ లక్ష్మి (కార్యనిర్వాహక కార్యదర్శి), మహేశ్ గౌడ్ (కార్యదర్శి), గోవింద్ నాయుడు ( కార్యనిర్వాహక కార్యదర్శి), పరమేశ్ (అధికార ప్రతినిధి), రాజు యాదవ్ (కార్యదర్శి), నంది మధు (కార్యదర్శి), రాష్ట్ర బిసి ఈడిగ సాధికార కమిటీ కన్వీనర్ అమర్నాథ్ గౌడ్, శివరాజప్ప, ఉప్పర సాధికారిక అధ్యక్షులు గోనబావి గోపాల్, కురువ సాధికారిక కన్వీనర్ ధనుంజయ్, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి, అయుబ్ బీ, శాంతి, సుజాత, రాజ్యలక్ష్మి, స్వర్ణలత, సుకన్య, నరసింహ నాయుడు, ఎల్ల గౌడ్, రాంబాబు, ఎల్లప్ప, చెన్నకేశవులు మొదలగు వారు పాల్గొన్నారు.

# క్వారీలు వైసీపీ దోపిడీ కేంద్రాలుగా మారాయి

**- కోటప్పకొండ వద్ద తెదేపా నేతలతో కలిసి క్వారీలను పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**




వైసీపీ నేతలు ప్రకృతి వనరులను ఆదాయ వనరులుగా మార్చుకున్నారని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో భాగంగా కోటప్పకొండ సమీపంలోని క్వారీలు, కాకాని వద్ద తెదేపా హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ కళాశాల భవనాలు, నరసరావుపేట లింగంగుంటలో తెదేపా హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల వద్ద నిర్వహించిన సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమంలో తెదేపా నేతలతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నరసరావు పేట నియోజక వర్గంలో యథేచ్ఛగా మట్టి, మైనింగ్ దోపిడీ జరుగుతోందన్నారు. కోటప్పకొండ పరిసరాల్లో అనధికార క్వారీలు కోకొల్లలు ఉన్నాయని.. గోరంత అనుమతులతో కొండంత తవ్వకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. క్వారీలు వైకాపా దోపిడీ కేంద్రాలుగా మారాయని, అనధికార మట్టి, మైనింగ్ తవ్వకాలతో రూ.300 కోట్లపైగా దోపిడీ జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు. గ్రానైట్ లారీలకు బిల్లుల్లేక పోయినా ఆపకుండా పంపేందుకు ఒక్కో లారీ నుంచి రూ.40 వేల చొప్పున వసూలు చేస్తున్నారని. వైకాపా నేతల దోపిడీతో ప్రభుత్వ ఖజానాకు రూ.కోట్ల గండి పడుతోందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైకాపా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు సామ్రాజ్యాధి నేతలుగా దోచుకుంటున్నారని అన్నారు.

# జగ్గయ్యపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ

**పాల్గొన్న టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**




జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో బండిపాలెం గ్రామంలో విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు పాలన గురించి వివరించి, అదేవిధంగా టిడిపి వస్తే సామాన్య ప్రజానీకానికి జరిగే మేలులను వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించమని కోరారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం కుటుంబంలోని ఒక విద్యార్థికి మాత్రమే జగన్ ఇస్తున్నాడని, అది కూడా కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని అమ్మఒడి, ఫించన్లు నిలుపుచేస్తున్నారన్నారు. అందువల్లనే చంద్రబాబునాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోలో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి అమ్మకు వందనం పథకం కింద డబ్బులు ఇస్తామని చెప్పారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైసీపీకి భయం పట్టుకుందన్నారు. కల్తీ మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో జగన్ సర్కార్ చలగాటం ఆడుతోందన్నారు. ఏదైనా మంచి పథకం ఉంటే తర్వాత అధికారంలోకి వచ్చిన వారు కొనసాగించాలి కానీ వ్యక్తులపై కక్షతో రద్దు చేయడం సరికాదన్నారు జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా చంద్రబాబు నాయుడు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రైతును దగా చేసిన జగన్‌రెడ్డి పాలన

# తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం





చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎర్రపాపిరెడ్డిగారిపల్లె వద్ద నీటమునిగిన వరిపంట

**రాష్ట్రంలో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారు. ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప.. రైతుకు ఒరిగింది ఏమీ లేదు. దీంతో వ్యవసాయం గిట్టుబాటుకాక క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు.**

1. రైతు రుణమాఫీ+అన్నదాత సుఖీభవ ద్వారా చంద్రన్న ప్రభుత్వంలో ఒక్కో రైతు రూ.1,15,000 లబ్ధి పొందగా వీటిని జగన్ రెడ్డి రద్దు చేసి రైతు భరోసా పేరుతో రూ.37,500 మాత్రమే ఇచ్చి రైతును దగా చేశారు.

2. చంద్రన్న పాలనలో ఉన్న రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ఉన్న పావలా వడ్డీ రుణాలను రద్దు చేశారు. చంద్రన్న పాలనలో 3 లక్షల రుణానికి రూ.6 వేలు చెల్లిస్తే, అదే రుణానికి జగన్ రెడ్డి పాలనలో రూ.12 వేలు చెల్లించాల్సి వస్తున్నది. బ్యాంకుకు ముందుగా వడ్డీ చెల్లించే రైతుకే లక్ష వరకు సున్నావడ్డీని అమలుచేస్తున్నారు.

3. చంద్రన్న పాలనలో వారంలోనే ధాన్యం బకాయిలు చెల్లింపులు చేయగా.. జగన్ రెడ్డి పాలనలో నెలలు గడుస్తున్నా

బకాయిలు చెల్లించడం లేదు. ధాన్యం సేకరణ తగ్గించారు. ఎంఎస్ పీకి తూట్లు పొడుస్తూ తరుగు, తేమ పేరుతో టన్నుకు సుమారు 3వేలు కోత కోస్తున్నారు.

4. చిన్న, సన్నకారు రైతులకు 90%, ఎస్సీ, ఎస్టీలకు 100% సబ్సిడీతో చంద్రన్న ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్, స్ప్రింక్లర్లను రద్దు చేసి వాణిజ్య పంటల రైతులకు జగన్ రెడ్డి ద్రోహం చేశారు.

5. పాడి రైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామనే హామీ ప్రకారం నాలుగేళ్లలో రూ.1,250 కోట్లు పాడి రైతులకు ఇవ్వకుండా ఎగనామం పెట్టారు. కేసుల మాఫీ కోసం సహకార డైయిరీల ఆస్తులతో పాటు ప్రభుత్వ ధనం రూ.6,000 కోట్లు అమూల్ కు ధారాదత్తం చేస్తున్నారు.

6. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి నేడు ఆక్వా, నాన్ ఆక్వా జోన్ గా విడదీసి యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.85 వరకు వసూలు చేస్తూ ఆక్వారంగాన్ని దెబ్బతీశారు.

7. చంద్రన్న రైతు రథం ద్వారా 23వేల ట్రాక్టర్లు ఇవ్వగా, జగన్ రెడ్డి ఇచ్చింది కేవలం 3,800 మాత్రమే.

8. ప్రజా రాజధాని అమరావతి రైతులపై 2,600 అక్రమ కేసులు పెట్టారు.

9. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీ జలాల్లో రాష్ట్ర నీటి హక్కుల్ని కేంద్రానికి, కర్ణాటకకు ధారాదత్తం చేశారు. పోలవరం, నదుల అనుసంధానం నీరుగార్చారు. సాగునీటి ప్రాజెక్టులపై చంద్రన్న రూ.68 వేల కోట్లు ఖర్చు చేయగా.. జగన్ రెడ్డి రూ.25 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

10. దేశంలోనే ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమస్థానంలో ఉంది. రాష్ట్రంలో 93.2 శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఒక్కో రైతు కుటుంబంపై సగటున రూ.2,45,554 అప్పు ఉన్నట్లు జాతీయ గణాంక సర్వేలో తేలింది.

11. రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఉందని ఎన్సీఆర్బీ రిపోర్ట్ స్పష్టం చేసింది. ఇప్పటివరకు 3వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.

12. చంద్రన్న వ్యవసాయాన్ని పండగ చేయగా, జగన్ రెడ్డి వ్యవసాయాన్ని దండగ చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతు మెడకు ఉరి బిగిస్తున్నారు.

13. ఆర్బీకేలు ఆర్భాటమే తప్ప రైతుకు ఒరిగిందేమీ లేదు.

## ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం

వైసీపీ అధికారంలోకి వచ్చాక వరి రైతులకు కనీస మద్దతు ధర లభించడం గగనమైపోయింది. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కుంభకోణాల మయంగా మారింది.

చైతన్యరథం

# తాడేపల్లిలో అట్టహాసంగా ముగిసిన 'మంగళగిరి వాలీబాల్ లీగ్ - 2' పోటీలు

- విజేత బాబు జగ్జీవన్ రామ్ జట్టు, నిడమర్రు గ్రామం
- సత్తాచాటిన 32 వాలీబాల్ జట్లు
- ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతుల ప్రదానం చేసిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల ఇంచార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మంగళగిరి (చైతన్యరథం):** నారా లోకేష్ ఆధ్వర్యంలో తాడేపల్లి బైపాస్ రోడ్డు వెంబడి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న "మంగళ గిరి వాలీబాల్ లీగ్-2" పోటీలు ఘన ంగా ముగిశాయి. క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. వాలీబాల్ పోటీల లో గెలుపొందిన విజేతలకు బహు మతుల ఆదివారం సాయంత్రం ప్రదానో త్సవం నిర్వహించారు. ఈ బహుమ తుల ప్రధానో త్సవం లో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, మాచర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మ నందరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడాకారు లకు నగదు, సర్టిఫికెట్స్, ట్రోఫీలతో పాటు టోర్న మెంట్‌లో పాల్గొన్న ప్రతి జట్టుకు వాలీబాల్ కిట్స్ అందజేశారు. నారా లోకేష్ స్ఫూర్తితో ప్రథమ బహుమతి కింద రూ 50 వేలు నిడమర్రు గ్రామాని కి చెందిన బాబు జగ్జీవన్ రావ్ జట్టుకు, ద్వితీయ బహుమతి కింద రూ 30 వేలు ఈమని గ్రామానికి చెందిన మన్నం అశోక్ జట్టుకు, తృతీయ బహుమతి కింద రూ 20 వేలు మంగళగిరి 15వ వార్డుకు చెందిన డి.ఎం యూత్ జట్టులు గెలుపొందాయి. ఈమని గ్రామానికి చెందిన మన్నం అశోక్ జట్టు, నిడమర్రు గ్రామానికి చెందిన బాబు జగ్జీవన్ రామ్ జట్ల మధ్య జరిగిన ఫైనాల్ మ్యాచ్‌ను కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మ నందరెడ్డిలు ప్రారంభించారు. నారా లోకేష్ స్ఫూర్తితో విజేతలకు ఇట్టా పెంచలయ్య రూ 50 వేలు, చిన్నబోతుల సుబ్బారావు రూ 30వేలు, ఇట్టా భాస్కర్ రూ 20వేలు, వాలీబాల్ కిట్స్‌ను కొమ్మారెడ్డి కిరణ్ సహ కారంతో అందించారు. విజేతలకు ప్రోత్స హకంగా విన్నర్ జట్టుకు మునగపాటి వెంకటేశ్వర రావు రూ 10వేలు, పడవల మహేష్ రూ 5వేలు, రన్నర్ జట్టుకు మన్నం అశోక్ రూ 10 వేలు, పడవల మహేష్ రూ 3 వేలు, తృతీయ జట్టుకు పడవల మహేష్ రూ 2 వేలు అందజేశారు. పోటీల లో పాల్గొనే క్రీడాకారులు, క్రీడాభిమాను లకు కోగంటి వెంకటేశ్వరరావు, గోర్ల వేణుగోపాల్ రెడ్డి ప్రతి రోజు టిఫిన్ ఏర్పాటు చేయగా చివరి రోజు ఆదివారం బిర్యాని, చికెన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లా డుతూ... క్రీడల్లో రాణించే వారు జీవితంలో ఎటువంటి అటుపోట్లైనా ఎదుర్కొంటారని, వారిలో మానసిక స్థిరత్వం ఉంటుందని గెలుపోటముల ను సమానంగా స్వీకరిస్తేనే జీవితంలో ముందుకు సాగుతామని చెప్పారు. నారా లోకేష్ సొంత నిధులతో నియో జక వర్గాన్ని అభివృద్ధి చేయడం గొప్ప విషయమన్నారు. జగన్ ప్రజలను హింసించి పైచాచిక ఆనందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఒక్క క్షణం కూడా ముఖ్య మంత్రిగా ఉండటానికి అనర్హుడని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వస్తే నియోజక వర్గం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆలోచించాలని అన్నారు. మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మ నందరెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యా ల్లాంటి క్రీడాకారులను ప్రోత్సహించి వారికి అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దడమే నారా లోకేష్ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆయన కోరారు. ప్రభు త్వం చేయలేని అనేక సంక్షేమ కార్యక్రమాలను నారా లోకేష్ అమలు చేస్తున్నారు. యువత ఉద్యోగా లు కోసం పక్క రాష్ట్రాలకు వెళ్ళుతుంటే నారా లోకేష్ ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిస్తున్నారని వ్యాఖ్యనించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మంగళగిరి నియోజకవర్గం చరిత్రలో లేని విధంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు నారా లోకేష్‌ను అఖండ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానక దేవి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీని వాసరావు, మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, కార్య దర్శులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి



- బస్సు యాత్ర వైసీపీ అధికారానికి చరమగీతం పాడే అంతిమయాత్ర కావాలి
- భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రచారం చేద్దాం
- వైసీపీ దుర్మార్గాలను ప్రజాక్షేత్రంలో ప్రజలకు తెలియజేద్దాం
- పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇన్‌ఛార్జ్, డాక్టర్ కొమ్మాలపాటి

**పెదకూరపాడు(చైతన్యరథం):** భవిష్య త్తుకు గ్యారెంటీ పేరుతో మహా నాడు వేదికగా అధినేత చంద్రబాబునాయు డు విడుదల చేసిన మినీమేనిఫెస్టోను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త, నాయకుని బాధ్యత అని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇన్‌ఛార్జ్, డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. అచ్చంపేట మండలం, పెద పాలెం గ్రామంలో జరగబోయే రచ్చబండ కార్యక్రమం, బహిరంగ సభను, బస్సు యాత్రను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. వైసీపీ దుర్మార్గాలను, దుష్ట రాజకీయాల ను,అవినీతి,అక్రమాలను ప్రజాక్షేత్రం లో ప్రజలకు తెలిపి వైసీపీని ప్రజా కోర్టులో దోషిగా నిరూపించాల న్నారు. టీడీపీ నిర్వహించబోయే ఈ బస్సు యాత్ర వైసీపీ అధికారానికి చరమగీతం పాడే అంతిమయాత్ర కావాలన్నారు.

## లిక్విడేషన్ ప్రక్రియను, లిక్విడేటర్‌ను రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

- మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి (చైతన్యరథం):** తుమ్మపాల వివి రమణ షుగర్ ఫ్యాక్టరీ కోసం ప్రభుత్వం వారు నియమించిన లిక్విడేషన్ ప్రక్రియను, లిక్విడేటర్‌ను రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో జిల్లా కలెక్టర్‌కీ మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడు తూ.. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ లిక్విడేటర్ ను వెంటనే రద్దు చేయాళలని, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే తరిమికొడతామని, షుగర్ ఫ్యాక్టరీ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీపై మంత్రి గుడివాడ అమర్నాథ్ సమాధానం చెప్పాలి. మంత్రి గుడివాడ అమర్నాథ్ షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను రియల్ ఎస్టేట్ వ్యాపారు లకు కట్టబెట్టే కుట్ర.చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు స్పందనలో అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆయన కలెక్టర్ కార్యాలయంలోనే బైటాయించారు. కలెక్టర్ కార్యాలయం ముందు రైతులు,కార్మికులు, టీడీపి నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు.

చైతన్యరథం

# రాష్ట్ర ప్రజలకు 'భవిష్యత్తు గ్యారెంటీ' పేరుతో భరోసా కల్పించిన చంద్రబాబు

▼ జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి



**మైలవరం(చైతన్యరథం):** ప్రతి వ్యక్తిని, ప్రతి ఒక్క సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని " భవిష్యత్తుకు గ్యారెంటీ " పేరుతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా చంద్రబాబు నాయుడు కల్పించారని జమ్మల మడుగు టీడీపీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బ రామిరెడ్డి అన్నారు. మైలవరం మండలం పెద్ద కొమ్మెర్ల గ్రామంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని నిర్వహించి న భూపేష్ సుబ్బారామి రెడ్డికి గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. రాములవారి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం యువకులు, నాయకులు, మహిళలతో కలి సి ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలు నారా చంద్రబాబు నాయుడు కుటుంబ పెద్ద లాగా ప్రతి వ్యక్తిని, ప్రతి ఒక్క సామాజిక వర్గా న్ని దృష్టిలో పెట్టుకొని " భవిష్యత్తుకు గ్యారెంటీ " పేరుతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ ఆరుగాలం కష్టపడే రైతన్నల కష్టాలను దృష్టిలో పెట్టుకొని సంవత్సరానికి 20-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తానని, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటిని అందిస్తానని, ప్రతి పేదవాడిని ధనవంతునిగా ఎదగడానికి సంపద సృష్టిస్తామని, నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతిని అందిస్తామని, బీసీల కొరకు రక్షణ చట్టాన్ని చేస్తామని, ప్రతి పేదవాడి కుటుంబానికి సంబంధించిన పిల్లల కొరకు తల్లికి వందనం పేరుతో ఆర్థిక సాయం చేయాలని మంచి ఆలోచన చంద్రబాబునాయుడు చేశార ని ఆయన అన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం రాష్ట్రము దివాలా తీసే పరిస్థితి నుంచి గట్టెక్కించి, అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితేనే సాధ్య మవుతుందని వివరించారు. అలాగే జమ్మలమడుగు నియోజక వర్గ భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు తనకు ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కావున ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున ఈ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజల్లేకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలోరాష్ట్ర కార్యదర్శి జంబా పురం రమణారెడ్డి, రాయల్ కిరణ్, పాపిరెడ్డి, పెద్దకొమ్మర్ల నాయకులు వెంకటరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటే శ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, ప్రదీప్ రెడ్డి,శివుడు,కిరణ్ కుమార్ రెడ్డి, శంకర్, చంద్ర శేఖర్ రెడ్డి, వెంకట రాముడు, రాజశేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, సురేష్, ఓబయ్య, వెంకటరెడ్డి,గోపాల్ రెడ్డి, ఇసాక్, ప్రతాప్ రెడ్డి, ఎలీషా, రామంజల్, నాగిరెడ్డి, శివరామి రెడ్డి, పుష్పరాజు, టీడీపీ నాయకులు, కార్య కర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో 12వ వార్డులో 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం



**జగ్గయ్యపేట (చైతన్యరథం) :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగ్గయ్యపేట పట్టణంలో విద్యానగర్ లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు ,12 వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా అధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గెల్లా వైకుంఠేశ్వర రావు, నాయకులు మెడక కోటేశ్వరరావు, చింతల పుల్లయ్య, మొగిలి శ్రీనివాసరావు, పాము బాబురావు, కాకర్ల శ్రీను, బత్తుల మోసోబు, షేక్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## 26వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు




చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. అన్నం క్యాంటీన్ ద్వారా నిత్యం వందలాది మందికి భోజన వసతి కల్పిస్తున్నారు. క్యాంటీన్ ద్వారా ప్రతిరోజూ నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. 10వ రోజు అన్నదానికి కనపర్రు మాజీ సర్పంచ్, నాతాని సత్యనారాయణ జ్ఞాపకార్థం కుమారుడు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు విరాళం అందించారు. 26వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 530 మందికి భోజన వసతి కల్పించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. సోమవారం అన్న క్యాంటీన్ వద్ద కేటీ రోడ్ మస్తాన్‌వలి, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్‌శంకర్ సింగ్, జవ్వాజి బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భూములు దోచుకోవడానికే పంచాయతీ సెక్రెటరీలకు రిజిస్ట్రేషన్ బాధ్యతలు

▼ ప్రభుత్వ నిర్ణయం వెనకున్న కుట్రను ప్రజలు గ్రహించాలి

▼ టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



**చిత్తూరు (చైతన్యరథం) :** గ్రామాల్లో భూములు రిజిస్ట్రేషన్ చేసే అధికారాన్ని పంచాయతీ సెక్రటరీలకు కట్టబెట్టడం చాలా విచిత్రంగా ఉందని, రిజిస్ట్రేషన్ చట్టంపై కనీస అవగాహన లేని పంచాయతీ సెక్రెటరీకి రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పజెప్పడం విడ్డూరంగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మిగిలి ఉన్నా ప్రభుత్వ భూముల్ని, గ్రామ కంఠాల్ని, వాగు పరంబోకుల భూమిని, గుట్ట పరంబోకులని స్వాహా చేసి వైసిపి నాయకులకి కట్టబెట్టడం కోసమే రిజిస్ట్రేషన్ అధికారాలను పంచాయతీ సెక్రెటరీకి అధికారాలు కట్టబెట్టడం జరిగిందన్నారు. పంచాయతీ సెక్రటరీలకు ఇప్పటికే పని భారంఅధికమైపో యిందని ఆందోళన చెందుతున్న తరుణంలో అదనంగా సబ్ రిజిస్టార్ పనుల బాధ్యత కల్పించడం విచిత్రంగా ఉందన్నారు. ఒక ముందస్తు కుట్రతో పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్ బాధ్యతల్ని అప్పగించడం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వ భూముల్ని స్వాహా చేయలనే కుట్రను ప్రజలు తిప్పికొట్టాలని సప్తగిరిప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మే, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకుడు కృష్ణమూర్తి యాదవ్, ఎస్సీ సెల్ నాయకుడు సురేష్, తవణంపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు వినాయక తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## నంద్యాల 'పల్లె నిద్ర'లో

# ప్రజా సమస్యలపై భూమా ఆరా

- అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను జగన్‌రెడ్డి మరో బీహార్‌గా మార్చాడు
- పేదవాడు మరింత పేదవాడుగా మారిన జీవన పరిస్థితులు
- రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు నాయుడు సీఎంగా రావాలి
- పల్లెలో ఉంటూ..ప్రజా సమస్యలు తీరుస్తూ.. ప్రజల అభిమానం చూరగొంటా: భూమా



**నంద్యాల (చైతన్యరథం):** పల్లె నిద్ర పేరుతో పల్లెలో వుంటూ, ప్రజా సమస్యల సాధనకు కృషి చేస్తూ, ప్రజల అభిమానం చూర గొంటానని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మ నందరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం అధిష్టానం ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకంలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఉద్దేశించిన పల్లె నిద్ర కార్యక్రమం రెండవ రోజులో భాగంగా నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామంలో రెండవ రోజు భూమా పల్లె నిద్ర కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం టిడిపి మొదటి మానిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమ పథకాలను వివరించే కరపత్రాలను ఇంటింటికీ అందించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాదికి మూడు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు..ప్రతి ఇంట్లో 18ఏళ్ల పైబడిన మహిళలు ఎంతమంది వున్నా నెలకు 1500 రూపాయలు,ప్రతి చిన్నారికి ఏడాదికి 18వేలు అందిస్తామని, ప్రతి రైతుకూ ఏడాదికి 20వేలు అందిస్తామన్నారు.

**అనంతరం మాజీ ఎమ్మెల్యే భూమా మాట్లాడుతూ..** వైసిపి నేత జగన్ ఒక్క ఛాన్స్ పేరుతో గద్దె నెక్కి అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను మరో బీహార్‌గా మర్చారన్నారు..వ్యవస్థలు అన్నీ నిర్వీర్యం చేసి రాష్ట్రంలో ప్రజలను ప్రతిపక్షాలను భయ భ్రాంతులను చేశారన్నారు. రాష్ట్రంలో పేదవారు మరింత పేదవారు అయ్యారని జీవనం గడవడం కూడా కష్టం అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. నంద్యాల నియోజక వర్గంలో టిడిపి హయాంలో మాత్రమే అభివృధి జరిగిందని,కాంగ్రెస్ వైసిపి పార్టీలకు ప్రాతి నిద్యం వహించిన శిల్పా కుటుంబం రాజకీయం అడ్డుపెట్టుకుని వ్యాపారాలు చేసుకుని కోట్లు గడించారని వారు విమర్శించారు.. ఆంధ్ర ప్రదేశ్ కు తిరిగి పూర్వవైభవం తెచ్చేందుకు యువ నేత లోకేష్ యువగళం పేరుతో ప్రజలతో మమేకం అయ్యారని, రాబోయే ఎన్నికలు టిడిపికి ఏక పక్షంగా ఉంటాయన్నారు..టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలు శాశ్వతంగా తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు లక్ష్మి రెడ్డి, కోటి లింగా రెడ్డి, లక్ష్మయ్య, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ వ్యాఖ్యలు అర్ధరహితం

- నాలుగేళ్లగా క్రైస్తవుల సంక్షేమాన్ని విస్మరించిన జగన్
- ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్రానికి లేఖలు రాయడం దుర్మార్గం
- ప్రభుత్వంపై విరుచుకుపడ్డ టీడీపీ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్




క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ చేసిన వ్యాఖ్యలకు యావత్ క్రైస్తవ సమాజం, తలదించు కుంటుందని, నిస్సిగ్గుగా మాట్లాడడం జాన్‌వెస్లీకి తగదని విశాఖ పార్లమెంట్ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రైస్తవుడని చెప్పికొనే జగన్‌రెడ్డి క్రైస్తవులకు చేస్తున్న మోసానికి ఇప్పటికే క్రైస్తవులు సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. సోమవారం విశాఖలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాలుగేళ్ల వైసీపీ పాలనలో క్రైస్తవులకి చేసింది ఏమీలేదని, చర్చి పాస్టర్లను హింసించినా, చర్చిలను ధ్వంసం చేసినా, క్రిస్టియన్ మినిస్ట్రీస్ భూములనుదోచుకున్నా ముఖ్యమంత్రి మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లగా గుర్తురాని దళిత క్రైస్తవులు ఇంకొక ఆరునెలలో ప్రభుత్వం దిగిపోతుందనగా క్రైస్తవుల కు ఎస్సి హెూదా కల్పిస్తున్నట్లుగా జగన్. కపట నాటకం తో కేంద్రానికి లేఖ పంపడం విడూరం కాదా అని ప్రశ్నిం చారు. రాజకీయ స్వలా భం కొరకే అలంకార ప్రాయమైన పదవులు క్రైస్తవు లకు ఇచ్చారని, వాటి వల్ల ఏ మాత్రం న్యాయం జరగ డం లేదన్నారు.టీడీపీ హయాంలో క్రిస్టియన్ మైనారిటీ సహెూదరులా పిల్లలకు విదేశాల్లో చదువుకోవ డానికి విదేశీ విద్య కింద ఒక్కొక్కరికి 10 లక్షలుఇచ్చి, ఉన్నతమైన స్థానం కల్పించారని అన్నారు. క్రిస్టి యన్ మైనారిటీ సహెూదరు లకు స్వయం ఉపాధి కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సబ్సిడీతో 4037 మందికి 35 కోట్ల 70 లక్షల 56వేలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. క్రైస్తవ మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనే ఉద్దేశంతో ప్రతి మహిళకు కుట్టు మిషన్ ఇచ్చి ప్రోత్సహించారని, నిరుపేద కుటుంబాలు పెళ్లిళ్లు చేసుకుంటే ఒక్కొ క్కరికి 50వేల రూపాయల ఆర్థిక సాయం చేశారని అన్నారు. క్రిస్మస్ పండుగ ఘనంగా జరుపుకోవాలని ఉద్దేశంతో క్రిస్మస్ కానుకని కూడా ప్రవేశపెట్టారు, ఈ సమాజంలో పాస్టర్స్ చేస్తున్న సేవను గుర్తించి చర్చి నిర్మాణాలకు 277 చర్చిలకు 30 కోట్లు 89 లక్షలు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుంద న్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రైస్తవ పాస్టర్లకు గౌరవవేతనం రూ. 5000లు రాష్ట్రం లో ఎంత మంది పాస్టర్లకు ఇచ్చారో బహిర్గ తం చేయా లని డేవిడ్ డిమాండ్ చేశారు.క్రైస్తవ సమాజం, పవిత్ర స్థలమైన జెరూసలేముకు టీడీపీ ప్రభుత్వంలో 44 బ్యాచ్ ల ద్వారా 2029 మందిని పవిత్ర యాత్ర కు పంపించడం జరిగిందని, దళిత. ఈ కార్యక్ర మం లో, బావవరపు చిన్ని, బచ్చు రాజు, బర్రి రాజ్ కుమార్, శంకర్రావు,సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

---

# అసంపూర్తిగా నిలిచిపోయిన రాళ్లపాడు రిజర్వాయర్ పనులు

- కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు(చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వంలో వేల ఎకరాలకు సాగునీరు అందించే రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమ కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. లింగసముద్రం మండలం, కందుకూరు నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, కందుకూరు నియోజకవర్గ టీడీపీఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు ఆధ్వర్యంలో బస్సుయాత్ర చేస్తున్న పార్టీ నేతలు, రాళ్లపాడు రిజర్వాయర్ ఎడమ కాలువ దగ్గర సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి రంగం పట్ల, రైతుల పట్ల జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రేమ ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.

వైసీపీ ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడంతో వారు ఆవేదన చెందుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ఉదయగిరి మాజీ శాసన సభ్యులు కంభం విజయరామిరెడ్డి, కోవూరు నియోజవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నెల్లూరు జడ్పీ మాజీ చైర్మన్ పెంచలబాబు యాదవ్, నియోజకవర్గ పరిశీ లకురాలు కె. కుసుమ కుమారి, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసింది టీడీపీనే : ముద్దరబోయిన

- నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి
- అమలు చేసిన పథకాల కన్నా రద్దు చేసిన పథకాలే ఎక్కువ
- సంపద సృష్టించి పేదవాడిని ధనికుడిగా మార్చటమే టీడీపీ లక్ష్యం
- నూజివీడు టీడీపీ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని జగన్ రెడ్డి వచ్చాక అమలు చేసిన పథకాల కన్నా రద్దు చేసిన పథకాలే ఎక్కువ అని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం, రమణక్కపేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. రైతు భరోసా 13000 ఇస్తానని పేర్కొన్న జగన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకంతో కలిపి ఇవ్వడం మోసం చేయడమే అన్నారు. అలా కాగా వచ్చే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అన్నదాత పథకం కింద కేంద్రంతో సంబంధం లేకుండా రైతులను ఆదుకునేందుకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. మొత్తంగా రూ.20,000 అన్నదాతల ఖాతాలో జమ చేస్తామన్నారు. చదువుకునే ప్రతి ఒక్కరికి అమ్మ ఒడి ఇస్తానన్న జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చాడని మరో విద్యార్థి చదువును ప్రశ్నార్ధకం చేశాడని అన్నారు. గత ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తదితరులను అమలుపరుస్తామన్నారు. నేటి ప్రభుత్వం అమలుపరుస్తున్న అమ్మ ఒడి ,విద్య దీవెనలతో పోల్చి చూస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థికి సంక్షేమ ఫలాలు అందాలని నారా చంద్రబాబునాయుడు ప్రతి విద్యార్థికి, తల్లికి వందనం కింద 15,000 ఇస్తానని టిడిపి మేనిఫెస్టోలో పెట్టారన్నారు. 45 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇస్తానన్న జగన్ రెడ్డి తరువాత చేతులెత్తేసాడని చంద్రబాబు దానిని నికార్సుగా అమలు చేస్తానని మహా శక్తి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 ఇచ్చేందుకు పథకాలు రూపొందించారు అన్నారు. చేతకాని దద్దమ్మ ప్రభుత్వంలా ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అప్పులు తీసుకురావాల్సిన అవసరం తమకు లేదని సంపదను సృష్టించి ప్రతి పేద వాడిని దనికుడిగా మార్చేందుకు వచ్చే టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా సంవత్సరాలు గా పెండింగ్లో ఉన్న ఫారెస్ట్ రెవెన్యూ జాయింట్ సర్వే నిర్వహించి రమణక్కపేట రైతుల సమస్యను తీర్చేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. తన తాతల భూములు పేదలకు ఇచ్చామని చెప్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు మూడుసార్లు ఎన్నికైనా ఆ భూముల కు పట్టాలు ఎందుకు ఇప్పించలేద న్నారు. మళ్లీ ఎన్నికల సమయంలో పట్టాలిపిస్తానని ఎమ్మెల్యే మామూలు గా హామీ ఇస్తారన్నారు, నిలబెట్టుకో లేని మాటకు ఎన్ని హామీలు ఇస్తే ఏమిటని ముద్దర బోయిన వెంకటేశ్వ రరావు విమర్శించారు. గ్రామంలో జగనన్న ఇళ్ల స్థలాలు ఇచ్చిన నేటికి గృహాల నిర్మాణం ప్రారంభం కాలేదని ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులు మాయలు చేయడానికి సిద్ధమయ్యారన్నారు. ఈ కార్యక్రమం లో ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు దేవినేని డేలరామ్, మండల ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు రంగు అంజనేయులు,ఉప్పే సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ రంగు వాసు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాణ కార్యదర్శి గద్దె రఘు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ తల్లిబోయిన సత్యనారాయణ, సర్పంచ్ మొక్కపాటి మురళీకృష్ణ,మేదరమెట్ల సురేంద్ర రావు, నూజివీడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీత రావు, నియోజకవర్గ టీడీపీ నాయకులు యనమదల సత్యనారాయణ (నాని),మండల గ్రామ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

- అన్నదానం నిర్వహించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



**జగ్గంపేట (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ పేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని ఈ ప్రభుత్వం నిర్దాక్షిణంగా రద్దు చేయడం చాలా దారుణమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేద వారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు కిర్లంపూడి మండలం సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ జంపన వెంకట సీతారామచంద్ర వర్మ ఏర్పాటుచేసిన భోజనాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌లు అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్న దానం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ, నవీన్‌లు మాట్లా డుతూ ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, కిర్లం పూడి మండలం యువ నాయకులు జంపన రవి వర్మ, జీను మణి బాబు, కొత్త కొండబాబు, మంచి కంటి శ్రీను, క్లస్టర్ ఇన్చార్జిలు పైడి పాల సూరిబాబు, కన్నబాబు, అడపా భరత్, ఉంగరాల రాము, బొల్లంరెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, వేములకొండ జోగారావు, తూము కుమార్, కుర్ల చినబాబు, ఎండి కాజా, జ్యోతుల కోటేశ్వరరావు, అర్జెంపూడి శ్రీను, సమ్మెట వీరబాబు, వేపకాయల దత్తు తదితరులు పాల్గొన్నారు.

## 'భవిష్యత్తు గ్యారెంటీ' కరపత్రాలను పంపిణీ చేసిన తిరువూరు టీడీపీ ఇంచార్జి శావల దేవదత్



**తిరువూరు (చైతన్యరథం):** కొండపర్వ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ-మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శావల దేవదత్ ప్రతి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ.. మహాశక్తి పథకంలో అడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, ప్రతిఇంటికి ఉచిత మంచినీటి కుళా యి, అన్నదాతకు పెట్టుబడిసాయం, యువతకు ఉద్యోగం, నిరుద్యోగభృతి, దాడుల నుండి రక్షణ కొరకు బీసీ చట్టం, పేదలను ధనవంతులుగా తీర్చిదిద్దడం వంటి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, గ్రామ పార్టీ మొలుగుమాటి శ్రీధర్, ఎన్.టి.ఆర్.జిల్లా తెలుగయువత కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, కొమ్మినేని రాజేష్ ఖన్నా,పంది మల్లయ్య స్వామి, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# టీడీపీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన

- నాలుగేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయి
- పలు రకాల సంస్కరణల పేరుతో వైసీపీ నాయకుల జేబులు నింపే కార్యక్రమం
- టీడీపీ అఖండ మెజారిటీతో గెలవడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి (చైతన్యరథం):** రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వాడవాడల అపూర్వ స్పందన లభించదని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రౌతుకుంటా పంచాయితీలో పోతువాండ్ల, కుమ్మరపల్లె, బాటవాండ్ల పల్లె, రాష్ట్ర 'భవిష్యత్తు చంద్రబాబు గ్యారెంటీ, రాష్ట్రానికి ఇదేమి కర్మ' కార్యక్రమాలు టీడీపీ కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రాష్ట్ర భవిష్యత్తు కు చంద్రబాబు గ్యారెంటీ ,రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలకు యువతి యువకులు ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తుందని వైసీపీ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత ఏర్పడిందని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా కుంటుపడ్డాయని ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. పలు రకాల సంస్కరణల పేరుతో వైసీపీ నాయకులకు జేబులు నింపే కార్యక్రమం చేపట్టారని రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాము నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించడానికి మొదట ప్రాధాన్యమి స్తామన్నారు. రౌతుకుంట పంచాయితీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, మండల అధ్యక్షులు రెడ్డయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఖాదర్ భాష, రాజారెడ్డి,నూరు ఎకరాల రంగారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు హరి యాదవ్,గోపినాద్ రెడ్డి, సుబ్బరాజు యాదవ్,నాగార్జున, నాగరాజ, రాజన్న,గురిగింజ కుంట రాజన్న,రెడ్డి భాష, నాగేంద్ర, ప్రసాద్, సోముశేకర, చంద్రశేఖర్, ప్రతాప్,అంజి, పవన్, శేఖర్ నాయుడు, శ్రీహరి,అది, బయ్యారెడ్డి, బాబు రెడ్డి,అలం సాబ్, అంతకుమార్,నాగార్జున రెడ్డి, రామాంజులు రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,ఖాదర్ హుసేన్, జంగిటిబాబు, మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2న జగ్గంపేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చైతన్య రథయాత్ర

- నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, మండల ప్రధాన కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్




**జగ్గంపేట (చైతన్య రథం) :** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండల టిడిపి అధ్యక్షులతో ప్రధాన కార్యదర్శుల తో క్లస్టర్ ఇన్చార్జిలతో జులై రెండో తేదీన జగ్గంపేట నియోజకవర్గం లో నిర్వహించ తలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర పై జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జులై రెండవ తేదీన జగ్గంపేట టిడిపి కార్యాలయం నుండి భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ప్రారంభమై ముందుగా మల్లవరం ఎత్తిపోతల పథకం సందర్శిస్తారు. గత ప్రభుత్వంలో అత్యంత ఎత్తైన ప్రదేశం లో ఉన్న మల్లవరం, మొల్లేరు, గోవిందపురం గ్రామాలకు సాగునీరు త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా శంకుస్థా పన చేసి పనులు ప్రారంభించి అన్ని రకాల మెటీరియల్ రప్పించడం ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేయడంపై నిరసన తెలియజేసి అనంతరం గోకవరం రోడ్డులో గల గత తెలుగుదేశం ప్రభుత్వంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మోడ్రన్ డిగ్రీ కాలేజీని సందర్శించి గత ప్రభుత్వంలో 80 శాతం పనులు పూర్తి చేసుకుని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుపయోగంగా ఉన్న కాపు కళ్యాణ మండపం, ఇండోర్ స్టేడియం సందర్శించి నాలుగు సంవత్సరాలలో ఈ వైసీపీ ప్రభుత్వం ఏమి చేసిందని సెల్ఫీ చాలెంజ్ ఇవ్వడం జరుగుతుందని అనంతరం తాళ్లూరు పుష్కర పంప్ హౌస్ ను సందర్శించి రైతులు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం తాళ్లూరు లిఫ్టను నిరుపయోగంగా వదిలేయుటంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. తరువాత రచ్చబండ నిర్వహించి బస్సు యాత్ర పూర్తి చేస్తారని దీనికి నియోజకవర్గం నాయకులందరూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు అడపా భరత్ ఉంగరాల రాము పైడిపాల సూరిబాబు, జీను మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది రాష్ట్రమా.. రావణ కాష్టమా జగన్ సమాధానం చెప్పాలి

- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

**మైలవరం(చైతన్యరథం):** జగన్మోహన్ రెడ్డి ఇది రాష్ట్రమా..? రావణ కాష్టమా సమాధానం చెప్పండి ? అంటూ టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మీడియా ముఖంగా ప్రశ్నించారు. మంత్రులే గన్ లైసెన్సుకు అప్లై చేస్తున్నారంటే రాష్ట్రాన్ని మరో పాత బీహార్ చేశారని, ఆంధ్రప్రదేశ్‌ను ఆటవిక రాజ్యం చేసి, మరో 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ఎంపీ నేను వైజాగ్ లో ఉండను హైదరాబాద్ వెళ్ళిపోతాను అంటున్నాడని, కోటి 75 లక్షలు వాళ్ళ ఆడిటర్ కిడ్నాపర్లకు ఇచ్చాడు. కిడ్నాప్ డ్రామాలో కొట్టించుకున్న రెండో రోజు సాక్షి పత్రికలో కోటి యాభై లక్షల యాడ్లు ఎలా వచ్చాయో జగన్‌రెడ్డి సమాధానం ఇవ్వాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రిని ... ఆడిటర్ కుటుంబ సభ్యులతో కలిశాడు ఏ పేపర్లో అయినా వచ్చిందా ? ముఖ్యమంత్రి ఎంపీ కుటుంబాన్ని ఎందుకు ఓదార్చలేదు అని ఆయన ప్రశ్నించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ వైజాగ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి డ్రస్సు లేకుండా వచ్చాడన్నారు. మహిళలపై దాడి జరిగితే దిశా చట్టం పెట్టాలి ఏమైంది నీ దిశ చట్టం ? పట్టుకున్న వాళ్ళ మీద పీడి యాక్టు ఎందుకు పెట్టలేదు ? ఈ డ్రామాలు ఏంటి అని దుయ్యబట్టారు.



**ఇద్దరికీ నేను బహిరంగ చాలెంజ్ చేస్తున్న...** ఐదేళ్లు మంత్రిగా పనిచేసి నేను చేసిన అభివృద్ధిని చెప్పేందుకు నేను సిద్ధం అని దేవినేని అన్నారు. జగన్ రెడ్డి హయాంలో ఆ ఇద్దరు మంత్రులు నాలుగేళ్లలో ఏ ప్రాజెక్టుకు ఎంత ఖర్చు పెట్టారు ఎన్ని పూర్తి చేశారో చేసిన పనికి బహిరంగ చర్చకు సిద్ధమా ? అని చాలెంజ్ విసిరారు.

# రహదారులపై చిక్కుకున్న పర్యాటకులు

## కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలే కారణం

హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా ఏర్పడిన భారీ ట్రాఫిక్ జామ్ మధ్య వందలాది మంది ప్రయాణికులు సోమవారం రోడ్లపై చిక్కుకుపోయారు. హిమాచల్ ప్రదేశ్ దేశంలో ప్రముఖ పర్యాటక ప్రాంతం. వేసవిలో ఇక్కడకు పర్యాటకుల తాకిడి బాగా ఎక్కువగా ఉంటుంది. మండి - కులు జాతీయ రహదారిలో తీవ్రఅడ్డంకులు ఏర్పడటంతో 200 మందికి పైగా పర్యాటకులు హిమాచల్ మండి జిల్లాలోని ఔట్ సమీపంలో చిక్కుకుపోయారు. రోడ్డు మూసివేయటంతో ట్రాఫిక్ జామ్‌కు దారి తీసినందున ఆదివారం సాయంత్రం నుండి మేము చిక్కుకుపోయామని పలువురు ప్రయాణికులు తెలిపారు. కిలోమీటర్ల మేర రోడ్లకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. మండి జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా చండీగఢ్-మనాలి హైవేపై 7వ మైల్ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో అడ్డంకులు ఏర్పడి భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. బండరాళ్లు రహదారిని మూసివేయటవతో ప్రయాణీకులు రోడ్లకు ఇరువైపులా నిలబడి ఉండటం చాలా ప్రాంతాల్లో కనిపించింది. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా పండో-కులు విస్తరించి ఉన్న ఔట్ సమీపంలోని ఖోటినల్లాలో కూడా అకస్మిక వరదలు సంభవించి బండరాళ్లు రోడ్లపైకి దొర్లుకువచ్చాయి. పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, పెద్ద విస్తీర్ణంలో రోడ్లను అడ్డుకునే భారీబండరాళ్లను పేల్చడానికి పేలుడు పదార్థాలను ఉపయోగిస్తున్నారని మండి పరిపాలన అధికారులు చెప్పారు. చండీగఢ్‌ను మనాలితో కలిపే జాతీయ రహదారి-21ని ఏడు-ఎనిమిది గంటల్లో ట్రాఫిక్ కోసం తిరిగి తెరుస్తామని వారు తెలిపారు. రోడ్డు తెరిచే వరకు మండి వైపు వెళ్లవద్దని ప్రయాణికులకు సూచించినట్లు వారు తెలిపారు.



# నేడు ఐదు కొత్త వందేభారత్ రైళ్ల ప్రారంభం

న్యూఢిల్లీ: ఈ నెల 27న(మంగళవారం) ఐదు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు ప్రధాన మంత్రి కార్యాలయం(పీఎంఓ) సోమవారం తెలిపింది. ఐదు వందేభారత్ రైళ్లు ఒకే రోజు ప్రారంభం కావటం ఇదే తొలిసారి.

ఐదు కొత్త వందే భారత్ రైళ్లు: రాణి కమలాపతి - జబల్‌పూర్, ఖజురహో - భోపాల్ - ఇండోర్, మడ్గావ్ (గోవా) - ముంబయి, ధార్వాడ్ - బెంగళూరు, హతియా-పాట్నా .

రాణి కమలాపతి-జబల్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మహాకౌశల్ రీజియన్ (జబల్‌పూర్) నుండి మధ్యప్రదేశ్ సెంట్రల్ రీజియన్ (భోపాల్)కి కలుపుతుంది. అలాగే, భేరాఘాట్, పచ్మర్హి, సాత్పురా మొదలైన పర్యాటక ప్రదేశాలు కూడా మెరుగైన కనెక్టివిటీ ద్వారా ప్రయోజనం పొందుతాయి. ఈ మార్గంలో ప్రస్తుతం ఉన్న అత్యంత వేగవంతమైన రైలుతో పోలిస్తే ఈ రైలు దాదాపు ముప్పై నిమిషాల అధిక వేగంతో ఉంటుంది.

ఖజురహో-భోపాల్-ఇండోర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మాల్వా ప్రాంతం (ఇండోర్), బుందేల్ ఖండ్ ప్రాంతం (ఖజురహో) నుండి సెంట్రల్ రీజియన్ (భోపాల్)కి కనెక్టివిటీని మెరుగు పరుస్తుంది. ఇది మహాకాళేశ్వర్, మండూ, మహేశ్వర్, ఖజురహో, పన్నా వంటి ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ రైలు మార్గంలో ప్రస్తుతం ఉన్న అత్యంత వేగవంతమైన రైలు కంటే దాదాపు రెండు గంటల ముప్పై నిమిషాల వేగంతో ఉంటుంది.

మడ్గావ్ (గోవా)-ముంబై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ గోవాలో మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్. ఇది ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, గోవాలోని మడ్గావ్ స్టేషన్ మధ్య నడుస్తుంది. రెండు ప్రదేశాలను కలుపుతున్న ప్రస్తుత వేగవంతమైన రైలుతో పోల్చినప్పుడు, ఇది ఒక గంట ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది.

ధార్వాడ్-బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కర్ణాటకలోని ముఖ్యమైన నగరాలను - ధార్వాడ్, హుబ్బల్లి , దావణగెరెలను రాష్ట్ర రాజధాని బెంగళూరుతో కలుపుతుంది. ఈ ప్రాంతంలోని పర్యాటకులు, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు మొదలైన వారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. ఈ మార్గంలో ప్రస్తుతం ఉన్న అత్యంత వేగవంతమైన రైలుతో పోలిస్తే ఈ రైలు దాదాపు ముప్పై నిమిషాల వేగంతో ఉంటుంది.

హతియా-పాట్నా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జార్ఖండ్ , బీహార్‌లకు మొదటి వందే భారత్ రైలు. పాట్నా, రాంచీల మధ్య కనెక్టివిటీని పెంపొందిస్తూ ఈ రైలు పర్యాటకులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలకు వరంగా మారనుంది. రెండు ప్రదేశాలను కలుపుతున్న ప్రస్తుత వేగవంతమైన రైలుతో పోల్చినప్పుడు ఇది ఒక గంట ఇరవై ఐదు నిమిషాల ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ కొత్త రైళ్ల ప్రవేశంతో దేశంలోని రైలు నెట్‌వర్క్‌లో నడుస్తున్న వందే భారత్ రైళ్ల మొత్తం సంఖ్య 23కి చేరుకుంటుంది.

# ఢిల్లీలో తుపాకీతో బెదిరించి రూ.2 లక్షలు దోపిడీ



న్యూఢిల్లీ: న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ సొరంగంలో శనివారం నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు తుపాకీతో బెదిరించి డెలివరీ ఏజెంట్, అతని సహచరుడి నుండి రూ.2 లక్షలు దోచుకున్నారు. బాధితులు డబ్బును డెలివరీ చేసేందుకు క్యాబ్‌లో గురుగ్రామ్ వైపు వెళుతుండగా ఈ ఘటన జరిగిందని పోలీసులు వార్తా తెలిపారు. 1.5కి.మీ పొడవున్న ఈ సొరంగం న్యూఢిల్లీని సరాయ్ కాలే ఖాన్, నోయిడాతో కలుపుతుంది. ఈ దోపిడీ ఘటన సీసీటీవీలో రికార్డైంది. దీనిపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా రాజీనామా చేయాలని అన్నారు. ఢిల్లీ ప్రజలకు భద్రత కల్పించే వ్యక్తికి మార్గం కల్పించండి. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీని సురక్షితంగా ఉంచలేకపోతే, దానిని మాకు అప్పగించండి. నగరాన్ని దాని పౌరులకు ఎలా రక్షించాలో మేము చేసి చూపిస్తామన్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్(న్యూఢిల్లీ) ప్రణవ్‌తాయల్ మాట్లాడుతూ, "ఓమియా ఎంటర్‌ప్రైజెస్, చాందినీ చౌక్‌లో డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న బాధితుడు శనివారం తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. అతను గుర్గావ్‌లో నగదు బ్యాగ్ డెలివరీ చేయడానికి

తన సహచరుడితో కలిసి వెళ్తున్నాడని తెలిపాడు. వారు లాల్‌ఖిలా నుండి ఓలా క్యాబ్‌ను అద్దెకు తీసుకున్నారు.వారు రింగ్ రోడ్‌లోని సొరంగంలోకి ప్రవేశించినప్పుడు, రెండు మోటార్‌సైకిళ్లపై వచ్చిన నలుగురు వ్యక్తులు తమ వాహనాలను దారికి అడ్డంగా నిలిపి తుపాకీతో బెదిరించి రూ.2 లక్షలతో కూడిన వారి బ్యాగ్‌ను తీసుకెళ్లారని చెప్పాడు.

### హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ

హిమాచల్‌ప్రదేశ్,మధ్యప్రదేశ్‌లకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రానున్న రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీవర్షాలు, ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

### కొత్తగా 47 కరోనా కేసులు

న్యూఢిల్లీ: భారతదేశంలో గత 24 గంటల్లో 47 కొత్త కరోనావైరస్ కేసులు నమోదయ్యాయి. దేశంలో ఇప్పటివరకు నమోదైన మొత్తం కేసులసంఖ్య దాదాపు 4.50కోట్లు కాగా,మరణాల సంఖ్య 531,903గా నమోదైంది.ఒమైక్రాన్ వేరియంట్ కారణంగా కరోనా కేసులు పెరిగిన తర్వాత గత మూడునెలలుగా కోవిడ్ కేసులు తగ్గుముఖం పట్టాయి. కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టడం వల్ల ఆసుపత్రిలో చేరేవారి సంఖ్య క్రమంగా తగ్గుతోందని ఆరోగ్యనిపుణులు గుర్తించారు.అయినప్పటికీ, వృద్ధులు, దీర్ఘకాల వ్యాధులు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. బూస్టర్ డోస్‌లు తీసుకోవాలని, కోవిడ్-19 ప్రోటోకాల్‌లను కొనసాగించాలని సూచిస్తున్నారు.

### చెన్నై విమానాశ్రయంలో చిక్కుకుపోయిన 150 మంది ప్రయాణికులు

చెన్నై:సోమవారంఢిల్లీకి వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం ఆలస్యం కావడంతో చెన్నై విమానాశ్రయంలో దాదాపు 150మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఈ విమానం సోమవారం ఉదయం 10.05 గంటలకు చెన్నైనుంచి బయలుదేరాల్సిఉంది. అయితే విమానం ఆలస్యం కావటంతో ప్రయాణికులు విమానాశ్రయంలోని బోర్డింగ్‌గేట్ వద్ద పడిగాపులు కాయాల్సివచ్చింది. విమానం ఎందుకు ఆలస్యమైందనే విషయంపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని ప్రయాణికులు తెలిపారు. విమానయాన సంస్థ తమకు ప్రత్యామ్నాయ విమానాలను కూడా ఏర్పాటు చేయలేదన్నారు.ఇలాంటి మరోసంఘటనలో, లండన్ నుండి ఢిల్లీకి ఎయిరిండియా విమానంలో రావాల్సిన ప్రయాణీకులు ఆదివారం జైపూర్ విమానాశ్రయంలో చిక్కుకున్నారు,ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా విమానం జైపూర్‌లో అత్యవసరంగా ల్యాండింగ్ చేయవలసి వచ్చింది. సుమారు రెండుగంటల తర్వాత, లండన్‌కు వెళ్లే విమానం ఢిల్లీకి తన ప్రయాణాన్ని పునఃప్రారంభించేందుకు అనుమతి ఇచ్చారు. విమాన విధులు, సమయ పరిమితులను పేర్కొంటూ పైలట్ విమానాన్ని నడపడానికి నిరాకరించాడు. ఎయిరిండియా తన ప్రయాణీకులు, సిబ్బంది భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది అదేసమయంలో ఆపరేషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తుంది, దీంతో వెంటనే విమానాన్ని నడపడానికి తాజా సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రయాణికులను తరలించామని అని ఎయిరిండియా అధికారులు తెలిపారు.

# ప్రిగోజిన్ తిరుగుబాటుతో పుతిన్ ప్రతిష్టకు దెబ్బ



పారిస్, ఫ్రాన్స్: వాగ్నెర్ ప్రైవేటు సైన్యం తిరుగుబాటు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను బలహీనపరచటమే కాకుండా ఉక్రెయిన్‌లో యుద్ధ గమనాన్ని ప్రభావితం చేయగలదని విశ్లేషకులు అంటున్నారు. వాగ్నెర్ చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ రెండు రోజుక్రితం తిరుగుబాటు ప్రకటించి, మాస్కో వైపు కవాతు చేసిన తర్వాత జరిగిన పరిణామాలతో వెనుతిరిగినప్పటికీ ఈ ఉదంతం పుతిన్ ప్రతిష్టను దెబ్బతీసింది,ఉక్రేనియన్ దళాలలో ధైర్యాన్ని పెంచింది. రష్యా దళాల్లో గందరగోళాన్ని సృష్టించింది.ఇది పుతిన్ సుదీర్ఘ పాలనకు ఇంకా అతిపెద్ద సవాలుగా, 1999లో పుతిన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రష్యాలో అత్యంత తీవ్రమైన భద్రతా సంక్షోభంగా భావిస్తున్నారు. అయితే ఇది యుద్ధ భూమిలో దీని ప్రభావం ఎంతవరకూ ఉంటుందనే విషయంలో స్పష్టత లేదు. మే చివరలో - జూన్ ప్రారంభంలో బఖ్‌ముట్(తూర్పు ఉక్రెయిన్‌లో సుదీర్ఘమైన రక్తపాతయుద్ధం జరిగిన ప్రదేశం) లో వాగ్నర్ దళాలను రష్యా దళాలు భర్తీ చేశాయి.

వాగ్నెర్ సైన్యం దాడులకోసం ఏర్పాటయిందే కానీ, రక్షణాత్మక కార్యకలాపాల కోసం కాదు. ఉక్రెయిన్ ఎదురుదాడి సమయంలో వారు ఎలాంటి పాత్ర పోషిస్తారనేది స్పష్టంగా తెలియలేదు అని సైనిక నిపుణులు అంటున్నారు. వాగ్నెర్ తిరుగుబాటు తూర్పు ఉక్రెయిన్‌లోని బఖ్‌ముట్ చుట్టూ జరిగే పోరాటాన్ని చెప్పుకోదగ్గ విధంగా ప్రభావితం చేయలేదని ఉక్రేనియన్ సైనికులు చెబుతున్నారు.

## బహిర్గతమైన లోసుగులు

అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఆదివారం మాట్లాడుతూ,వాగ్నెర్ తిరుగుబాటు పుతిన్ అధికారంలోని నిజమైన లోసుగులను బహిర్గతం చేసిందన్నారు. ప్రిగోజిన్ తిరుగుబాటు "పుతిన్ అధికారానికి ప్రత్యక్ష సవాలు" అని అమెరికన్ దౌత్యవేత్త ఒకరు చెప్పారు. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కూడా ఇదే విధమైన వైఖరితో ఉన్నారు. రష్యన్ శిబిరంలోని చీలికలను, దాని సైనిక, సహాయక దళాల యొక్క దుర్బలత్వాన్ని చూపుతోందన్నారు.

ఉక్రెయిన్‌లో రష్యన్ ఆపరేషన్ నిర్వహణపై మిలిటరీ ఉన్నతాధికారులతో వాగ్నెర్ సైన్యం అధినేత ప్రిగోజిన్ దీర్ఘకాల వైరం శనివారం కొద్దిసేపు తిరుగుబాటు రూపంలో మంటలు పుట్టించింది. వాగ్నెర్ దళాలు రోస్టోవ్-ఆన్-డాన్‌లోని సైనిక ప్రధాన కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుని రాజధాని వైపు వెళ్లాయి. దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించి ఆవేశపూరిత ప్రసంగంలో, ప్రిగోజిన్ రాజద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించారు. నేరస్థులను కఠినంగా శిక్షిస్తానని హెచ్చరించారు, రష్యాను అంతర్యుద్ధం అంచుకు నెట్టారని ఆరోపించారు. అయితే కొన్నిగంటల తర్వాత, వాగ్నెర్ చీఫ్‌కు, అతడి మనుషులకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ బెలారస్ అధ్యక్షుడు మధ్యవర్తిత్వం వహించిన ఒప్పందాన్ని పుతిన్ అంగీకరించారు. ప్రిగోజిను బెలారస్‌కు వెళ్లిపోవాలని ఆదేశించారు. ఈ వ్యవహారంలో శనివారం టెలివిజన్‌లో భయాందోళనలో కనిపించిన పుతిన్ విశ్వసనీయత దెబ్బతినిపోయిందని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్‌కు చెందిక విలియం అల్బెర్క్ అభిప్రాయపడ్డారు. మాస్కోలో అందరూ ఆశ్చర్యపోతున్నారు.. అది ఐదు నిమిషాల తిరుగుబాటు అయితే, అధ్యక్షుడు అంతర్యుద్ధం గురించి ఎందుకు మాట్లాడారన్నారు.

## కొనసాగిన రష్యా దాడులు

ఉక్రెయిన్‌లో తమ యుద్ధంపై ప్రిగోజిన్ తిరుగుబాటు ప్రభావం ఉండబోదని మాస్కో రష్యా స్పష్టం చేస్తోంది. ఈ తిరుగుబాటు తరువాత కూడా తమ దాడులు కొనసాగాయంటోంది. ఆదివారం, రష్యా దేశంలోని తూర్పు, దక్షిణ ప్రాంతంలో అనేక ఉక్రేనియన్ దాడులను తిప్పికొట్టామని తెలిపింది. అయితే 16 నెలల్లో భారీ నష్టాలను చవిచూసిన ఉక్రెయిన్‌లోని రష్యన్ దళాల నైతికతకు ఈ తిరుగుబాటు దెబ్బ అనే నిపుణులు



భావిస్తున్నారు. ఇది తప్పనిసరిగా రష్యన్ ధైర్యాన్ని ప్రభావితం చేస్తుందని ఫ్రాన్స్‌కు చెందిన మెడిటరేనియన్ ఫౌండేషన్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ అకడమిక్ డైరెక్టర్ పియర్ రజౌక్స్ అన్నారు.

## ప్రిగోజిన్ తిరుగుబాటు తరువాత తొలిసారి వీడియోలో రష్యా రక్షణ మంత్రి

మాస్కో: వాగ్నెర్ ప్రైవేటు సైన్యం తిరుగుబాటు తరువాత మొదటిసారిగా రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు సోమవారం తన మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వీడియోలో సైనిక దళాలతో మాట్లాడుతూ చూపించారు. వాగ్నెర్ వాగ్నెర్ ప్రైవేటు సైన్యం అధినేత యెవ్జెనీ ప్రిగోజిన్ తిరుగుబాటు తర్వాత రష్యా రక్షణ మంత్రి బహిరంగంగా కనిపించటం ఇదే మొదటిసారి. అయితే ఆ వీడియోలో ఆడియో మాత్రం లేదు. ఎక్కడ, ఎప్పుడు తీశారో కూడా తెలియరాలేదు. షోయిగు సహోద్యోగితో కలిసి విమానంలో వెళుతూ రష్యా యొక్క జపాడ్ (పశ్చిమ) మిలిటరీ గ్రూపింగ్ నిర్వహిస్తున్న కమాండ్ పోస్ట్‌లో నివేదికలు వింటున్నట్లు చూపించారు. ప్రశాంతంగా కనిపిస్తున్న షోయిగు, ఉక్రెయిన్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి గ్రూప్ కమాండర్ కల్నల్ జనరల్ యెవ్జెనీ నికిఫోరోవ్ నివేదికను వింటున్నట్లుగా ఆ వీడియోలో కనిపించింది.ఇటీవల రష్యాపై తిరుగుబాటు చేసిన యెవ్జెనీ ప్రిగోజిన్.. రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైన్యాధిపతి వాలెరీ గెరాసిమోవ్‌లను తనకు అప్పగించాలని డిమాండ్ చేశాడు.వారిద్దరూ అసమర్థులని, అవినీతి పరులని ఆరోపించారు. వారి తొలగింపు కోసం చాలాకాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. గెరాసిమోవ్ అప్పటి నుండి బహిరంగంగా కనిపించక పోవటం గమనార్హం. ఇలా ఉంటే సిబ్బంది మార్పుల విషయం అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికార పరిధిలోని అంశమని రష్యా అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

# ఈజిప్టులో భవనం కూలి ఆరుగురు మృతి?

ఈజిప్టులో తీరప్రాంత నగరమైన అలెగ్జాండ్రియాలో13 అంతస్తుల అపార్ట్‌మెంట్ భవనం సోమవారం కుప్పకూలిన దుర్ఘటనలో అరుగురు మృతి చెందారు. అయితే మృతుల సంఖ్యను అధికారులు ధృవీకరించటం లేదు. భవనంలో నిర్వహిస్తున్న సూపర్ మార్కెట్ కస్టమర్లు, అపార్ట్‌మెంట్ నివాసితులు సహా అనేక మంది శిథిలాల కింద చిక్కుకున్నారని స్థానిక మీడియాతో మాట్లాడిన ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అలెగ్జాండ్రియా గవర్నర్ మేజర్ జనరల్ మొహమ్మద్ ఎల్ షెరీఫ్ మాట్లాడుతూ, బ్లాక్‌లోని నివాసితులు నగరంలో నివసించరు, కానీ వేసవి నెలల్లో వస్తుంటారని చెప్పారు. ఈ భవనం 1970ల నాటిదని మిస్టర్ ఎల్ షెరీఫ్ చెప్పారు. సమీప భవిష్యత్తులో కూల్చివేతకు నిర్ణయించినట్లు తెలిపారు. భవనం ఎందుకు కూలిపోయిందో తెలుసుకోవడానికి దర్యాప్తు ప్రారంభించినట్లు గవర్నర్ ధృవీకరించారు.



రెస్క్యూ టీమ్‌లు శిథిలాలను తొలగించి, దాని కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు రంగంలోకి దిగారన్నారు. భవనం నిలువుగా చీలిపోవడం వల్లే కుప్పకూలినట్లు ప్రాథమిక పోలీసు నివేదిక నిర్ధారించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం ఆ ప్రాంతం లోని ఆసుపత్రులను సిద్ధం చేశారు. ఈజిప్ట్‌లో భవనాలు కూలిపోవడం సర్వసాధారణం, ఇక్కడ దేశంలోని గ్రామీణ ప్రావిన్సులలో, అలాగే పెద్ద నగరాల్లో జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ లేని నిర్మాణాలు ఎక్కువగా ఉన్నాయి. అలెగ్జాండ్రియాలో 7,000కు పైగా భవనాలు కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయాలని పార్లమెంటు సభ్యుడు మహమూద్ ఎస్సామ్ సోమవారం హౌస్ స్పీకర్ హనాఫీ గబాలీని కోరారు. ఇలా ఉంటే గత జనవరిలో, దేశానికి దక్షిణాన ఒక అపార్ట్మెంట్ భవనం కూలిపోవడంతో ఆరుగురు మరణించారు. మరుసటి నెలలో, దేశంలోని ఉత్తరాన ఉన్న నాలుగు అంతస్తుల భవనం ఒక గది నిండా గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో మరో ఆరుగురు మరణించారు మరియు 27 మంది గాయపడ్డారు. ఏప్రిల్‌లో అలెగ్జాండ్రియాలో మరో భవనం కూలి ఆరుగురు మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు.



# తలతిక్క నిర్ణయాలు ప్రచార ఆర్భాటాలతో విద్యా వ్యవస్థ నాశనం




- ✗ డీఎస్సీ లేదు
- ✗ టీచర్ల భర్తీ లేదు
- ✗ స్కూల్స్ విలీనంతో గందరగోళం
- ✗ స్కూల్స్ మూసివేత
- ✗ ఎయిడెడ్ స్కూల్స్ నాశనం
- ✗ కనీసం సరైన టాయిలెట్లు కూడా లేని స్కూల్స్ ఎన్నో




9,770 schools likely to be merged in high schools

The Hans India

Hans News Service | 9 July 2022 12:51 AM IST